## బుడమేరు ఆక్రమణల తొలగింపుపై సీఎం ఆదేశాలిచ్చారు

మొదటి పేజి తరువాయి

ఇంటింటి నష్టం అంచనా ప్రక్రియ అవసరమైతే ఇంకో రోజూ పొడిగిస్తామని తెలిపారు.

కోనసీమలో వెంటనే మొదలు పెట్టండి.. రంగంలోకి దిగిన మంత్రి నిమ్మల

ఎవరైనా ఇంట్లో లేకపోయినా.. వేరే ప్రాంతానికి వెళ్లినా వారు వచ్చాక కూడా నష్టం అంచనా నమోదు చేస్తామన్నారు. 10 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు పగలు రాత్రి కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. బుడమేరకు గండిపడి వచ్చిన నీటికి పోయే దారి లేక ఇబ్బందులు తలెత్తాయన్నారు. రేపు, ఎల్లుండి కూడా అవసరమైన చోట ఆహారం అందిస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. కాగా.. బుడమేరు వరద ప్రాంతాల్లో మంత్రి నారాయణ ఈరోజు ఉదయం పర్యటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సింగ్ నగర్‌లో వరద ముంపు తగ్గిందన్నారు. నాలుగైదు డివిజన్‌లలో లోతట్టు ప్రాంతాల్లో నీరు ఉందన్నారు. కండ్రిక వద్ద రోడ్డు సమాంతరంగా లేదని.. ఒక వైపు నీరు నిలవడంతో మోటార్లతో కాలువలకు మళ్లించామని చెప్పారు. రేపు (బుధవారం) సాయంత్రానికి ఎక్కడా వరద నీరు లేకుండా చేస్తామన్నారు. చంద్రబాబు సారథ్యంలో చేపట్టిన సహాయక చర్యలపై వరద బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పాడైన వస్తువులు, వాహనాల విషయంలో కూడా ఇన్సూరెన్స్ కంపెనీలతో ప్రభుత్వం మాట్లాడుతుందని తెలిపారు. వాహనాల మరమ్మత్తులకు యాభై శాతం ప్రభుత్వం భరిస్తుందన్నారు. పది వేల మంది కార్మికులు ముంపు ప్రాంతాల్లో క్లీనింగ్‌లో ఉన్నారన్నారు. మూడు రోజుల్లో విజయవాడ పూర్తిగా యధాస్థితికి వస్తుందన్నారు. నిన్నటి నుంచి ప్రారంభమైన సర్వే రేపటితో ముగుస్తుందన్నారు. చంద్రబాబు నివేదికను పరిశీలించి బాధితులకు సాయం అందిస్తారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు.

మొదటి పేజి తరువాయి

కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్‌కు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 45,000క్యూసెక్కుల వరదనీరు వచ్చిందని మంత్రి నిమ్మల తెలిపారు. ఫ్లడ్ మెనేజ్మెంట్ సరిగ్గా చేయడం వల్ల నష్ట తీవ్రతను తగ్గించగలిగామని పేర్కొన్నారు. ధవళేశ్వరం ప్రాజెక్టుకు ప్రస్తుతం 7లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని, ఇవాళ(మంగళవారం) సాయంత్రానికి 10లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. సాయంత్రానికి మ్పెదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉండడంతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. కొల్లేరు అవుట్ ఫ్లో పెంచడానికి అడ్డంకిగా ఉన్న కిక్కీసను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వరదనీటితో రాయలసీమకు సంబంధించిన రిజర్వాయర్లు, చెరువులు అన్నీ నింపి ప్రతిరోజూ నివేదిక అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, సహా పలువురు నీటి పారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

కోమసీమకు వరద ముప్పు..

మరోవైపు అంబేద్కర్ కోనసీమ జిల్లాకు భారీ వరద ముప్పు పొంచి ఉందని కలెక్టర్ మహేశ్ కుమార్ వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు మరో 72గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఇవాళ సాయంత్రానికి 10లక్షల క్యూసెక్కులు వరదనీరు ధవలేశ్వరం నుంచి దిగువకు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రేపటికల్లా 13లక్షల క్యూసెక్కుల నీరు బ్యారేజీ నుంచి దిగువకు వదిలి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని మహేశ్ కుమార్ వెల్లడించారు. భారీగా వరదనీరు దిగువకు వచ్చే అవకాశం ఉండడంతో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. లంక ప్రాంతాల్లో 17చోట్ల గోదావరి పాయలు దాటేందుకు ఇంజిన్ బోట్లు ఏర్పాటు చేశామని, ప్రజలను కాపాడేందుకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ చెప్పారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పడవలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మహేశ్ కుమార్ పేర్కొన్నారు

## 499మందిలో ఏ ఒక్కరికీ రుణమాఫీ కాలేదు: ఎమ్మెల్యే కేటీఆర్..

మొదటి పేజి తరువాయి

ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి రైతులను నిండా ముంచారని కేటీఆర్ మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణే నాగర్ కర్నూల్ జిల్లా పెంటవెల్లి గ్రామమని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 499మంది రైతులు ఉండగా.. ఏ ఒక్కరికీ రుణమాఫీ కాకపోవటం దారుణమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే కేటీఆర్ ట్విటర్‌లో నిప్పులు చెరిగారు. రుణమాఫీ పూర్తిచేశామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రివి బూటకపు మాటలని చెప్పడానికి ఈ గ్రామమే సజీవ సాక్ష్యమని చెప్పుకొచ్చారు. అంత మంది రైతులు ఉన్న పెంటవెల్లిలో ఒక్కరంటే ఒక్కరికీ మాఫీ కాకపోవడం పచ్చి మోసం కాక మరేమిటంటూ ప్రశ్నలు సంధించారు. గత డిసెంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 దాకా డెడ్ లైన్లు పెట్టుకుంటూ వచ్చిన సీఎం ఈ గ్రామ రైతులకు ఎందుకు మాఫీ కాలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పావుశాతం కూడా రుణమాఫీ చేయకుండా వందశాతం అయిపోయినట్టు సీఎం ఫోజులు కొడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే పెంట్లవెల్లి రైతులకు రుణమాఫీ చేసి నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఈ మేరకు పెంటవెల్లి గ్రామ రైతులు రుణమాఫీ కాలేదంటూ నిరసన తెలుపుతున్న వార్తాపత్రిక క్లిప్‌ను ట్వీట్‌కు కేటీఆర్ జతచేశారు.

## ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఇందులో భాగంగానే ఈరోజు(మంగళవారం) ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఆయా కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... భారీ వర్షాల నేపథ్యంలో విజయవాడను వరదలు ముంచెత్తాయని.. దీంతో ఎలక్ట్రానిక్ వస్తువులు దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వాటి రిపేర్లు చేసే అంశంపై కంపెనీల ప్రతినిధులు బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరదలతో ప్రజల ఇళ్లల్లోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిసి పాడైపోయాయని చెప్పారు. కంపెనీలు సామాజిక బాధ్యతతో బాధితుల ఎలక్ట్రానిక్ వస్తువులు రిపేర్ చేయడానికి ముందుకు రావాలని సూచించారు. స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్‌లో అందించాలని విన్నవించారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..

ఇప్పుడు ఆయా కంపెనీల ప్రతినిధులు స్పందించే తీరే కస్టమర్లలో ఆ కంపెనీ బ్రాండ్ నిలబడేలా చేస్తుందని అన్నారు. కంపెనీల వారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు విన్నవించారు. వారం రోజులు టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను సీఎం చంద్రబాబు కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తితో.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలు అందజేస్తామని కంపెనీల ప్రతినిధులు బాధితులకు హామీ ఇచ్చారు.

## రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే సహించం..

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఏపీలో వైసీపీ నాయకులు రాజకీయ ముసుగులో అరాచకాలకు, నేరాలకు పాల్పడుతున్నారని, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. నేరగాళ్లకు సమాజంలో స్థానం లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విజయవాడలోని బుడమేరు వాగుకు పూడ్చివేసిన గండ్ల ప్రాంతాన్ని మంత్రి రామానాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీలోకి ముప్పై టన్నుల భారీ బోట్లను వదలిపెట్టి డ్యాం గేట్లను ధ్వంసం చేసి ప్రజలు జలసమాధి అయ్యేలా కుట్రలు పన్నారని ఆరోపించారు. విజయవాడ ప్రాంత ప్రజలకు వైసీపీ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని అన్నారు. మనుషుల్లా ప్రవర్తించడం లేదని విమర్శించారు. రాజకీయ ముసుగులో రంగులు వేసుకుని వస్తే సహించబోమని హెచ్చరించారు. ఐదేళ్లలో వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా వైసీపీ ప్రజాక్షేత్రంలోకి వచ్చి సేవలందించాలని సూచించారు. ఒకప్పుడు నిర్లిప్తంగా ఉండే అధికారులు నేడు వరదల్లో ప్రజలను ఆదుకునేందుకు సమర్ధవంతంగా పనిచేశారని అభినందించారు. వరద సహాయం కింద రావలసిన నిధులతో పాటు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరామని చంద్రబాబు వెల్లడించారు. బుడమేరు వాగుపై మళ్లీ వరద రాకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## సైబర్ నేరాలకు ముకుతాడు..

## ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలు

న్యూఢిల్లీ: దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14%జ%) తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా ప్రకటించారు. ఈ ఏజెన్సీలు ఆన్‌లైన్ ఆర్థిక నేరాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కలిసికట్టుగా తక్షణ చర్యలకు దిగుతాయన్నారు. లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో 'సహకార సమాఖ్య'కు ఒక ఉదాహరణగా సీఎఫ్ఎంసీ సేవలందిస్తుందన్నారు.

## సీఎం మమత వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన హత్యాచార వైద్యురాలి తల్లి

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాజాగా చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి.

లంబోదరుడికి భారీ లడ్డూ.. ఎన్ని కేజీలంటే..?

అలాంటి వేళ సీఎం మమత వ్యాఖ్యలపై ట్రైయినీ వైద్యురాలు తల్లి మంగళవారం కోల్‌కతాలో స్పందించారు. సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. తమ కుమార్తె హత్యాచార ఘటనలో న్యాయం జరగాలంటూ జరుగుతున్న నిరసనలు అణిచి వేసేందుకు మమత ప్రభుత్వ ప్రయత్నిస్తుందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

తొలి రోజే ఈ 'గణపతి'రికార్డు

తన కుమార్తె దారుణ హత్యకు గురై తాము బాధపడుతున్న వేళ.. మమత బెనర్జీ చేసిన ఈ వ్యాఖ్యలు సున్నితత్వానికి దూరంగా ఉన్నాయన్నారు. ప్రతి ఏడాది దుర్గా పూజను తమ కుమార్తెతో కలిసి జరుపుకునే వారమని ఈ సందర్బగా ఆమె గుర్తు చేసుకున్నారు. కానీ భవిష్యత్తులో తమ కుమార్తెతో దుర్గా పూజ మాత్రమే కాదు.. ఏ పండగ కలిసి నిర్వహించుకోలేమన్నారు. ఇదే తరహా ఘటన సీఎం మమతా బెనర్జీ కుటుంబంలో జరిగితే.. ఆమె ఇలాగే స్పందించే వారా? అని ఆమె ప్రశ్నించారు.

ఇంటి దీపాన్ని శాశ్వతంగా ఆర్పేశారు..

తమ కుమార్తెకు న్యాయం జరగాలంటూ చాలా రోజులుగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. వాటిని అణిచేవేసేందుకు అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రయత్నాల్లో ఇది ఒకటన్నారు. తన కుమార్తెను హత్య చేయడం ద్వారా తన ఇంటి దీపాన్ని శాశ్వతంగా ఆర్పేశారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తె హత్యాచార ఘటన కేసులో న్యాయాన్ని అణచివేసే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇంతకీ సీఎం మమతా ఏం మాట్లాడారంటే..

కోల్‌కతాలోని సెక్రటేరియట్‌లో సీఎం మమతా బెనర్జీ సోమవారం మాట్లాడుతూ.. ఆర్ జీ కర్ మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ట్రైయినీ వైద్యురాలి హత్యాచార కేసును సీబీఐ దర్యాప్తు చేస్తుందన్నారు. ఈ కేసును సీబీఐ సాధ్యమైనంత త్వరగా ఛేదిస్తుందని తెలిపారు. పండగలు జరుగుతున్నాయని.. వాటి వైపు మరలాలంటూ ప్రజలకు ఆమె విజ్ఞప్తి చేశారు. అదీకాక ఈ జూనియర్ వైద్యులు నిరసనల కారణంగా.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం మమత ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలపై రాష్ట్ర ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికే ఆరోపణలు ఖండించిన సీఎం మమత..

మరోవైపు తమ కుమార్తె హత్యాచార కేసులో తాము మౌనంగా ఉండేందుకు ఓ సీనియర్ పోలీస్ అధికారి నగదు ఇవ్వబోయారంటూ ట్రైయినీ వైద్యురాలు తల్లిదండ్రులు ఆరోపించారు. ఈ వ్యాఖ్యలను సీఎం మమత ఖండించారు. ఇవి పూర్తి అపవాదు ఆరోపణలుగా ఆమె అభివర్ణించారు. ఈ ఆరోపణల వెనుక మోదీ ప్రభుత్వంతోపాటు వామపక్షాల కుట్ర దాగి ఉందని సీఎం మమతా బెనర్జీ మండిపడ్డిన విషయం విధితమే.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో షర్మిల పర్యటించారు.

మొదటి పేజి తరువాయి




తేవాలని.. కాదంటే బీజేపీ నుంచి బయటకు రావాలని సూచించారు. విజయవాడలో ఈరోజు(మంగళవారం) వరద ప్రభావిత ప్రాంతాల్లో షర్మిల పర్యటించారు. బాధితులను పరామర్శించి అండగా ఉంటానని షర్మిల ధైర్యం చెప్పారు. వరద బాధితులను పరామర్శించి, వస్త్రాలను షర్మిల పంపిణీ చేశారు.

కేంద్ర సహాయం ఏదీ..

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ... విజయవాడలో వరద. బీభత్సం అందరం చూశామని అన్నారు. బుడమేరు ముంపుతో ఏడు లక్షల మంది ప్రభావితం అయ్యారని చెప్పారు. 50 మంది వరదలతో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అపారమైన ఆస్తి నష్టంతో ప్రజలు దెబ్బతిన్నారని అన్నారు. విజయవాడకు సమీపంలోనే రాజధాని అమరావతి ఉందని చెప్పారు. ఒక్క విజయవాడలో ఇంత నష్టం జరిగితే ప్రభుత్వం ఏం చేస్తోందని షర్మిల ప్రశ్నించారు. రూ. 6, 888 కోట్ల నష్టం జరిగిందని సీఎం చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు. కేంద్ర బృందాలు ఏపీకి వచ్చి, చూసి పరిశీలించి వెళ్లాయని.. మరీ సాయం ఎందుకు చేయలేదని షర్మిల ప్రశ్నించారు.. ఏపీపై కేంద్ర ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఎందుకని షర్మిల నిలదీశారు.

బుడమేరు వరద ప్రాంతాల్లో మంత్రి నారాయణ పర్యటన

ఏపీకి ప్రధాని మోదీ ఎందుకు రావట్లేదు...

ఏపీ నుంచి ఎంపీలను గెలిపిస్తేనే బీజేపీ అధికారంలో ఉందన్న విషయం మరిచిపోకూడదని తెలిపారు. ప్రధాని మోదీ ఎక్కడెక్కడో తిరుగుతారని.. ఏపీకి ఎందుకు రావడం లేదని షర్మిల నిలదీశారు. అధికారం ఇచ్చిన ఏపీపై మోదీకి చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. బీజేపీతో కలిసి ఉండటంతో ఏపీకి ఒరిగిందేమీ లేదని షర్మిల విమర్శలు చేశారు. సీఎం చంద్రబాబు ఈ విషయంపై వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. తాము కేంద్రానికి రాష్ట్ర సమస్యలపై లేఖ రాశామని షర్మిల గుర్తుచేశారు.

రేషన్ బియ్యం ఎలా తింటారు..

ఆంధ్రప్రదేశ్‌లో గుక్కెడు మంచి నీళ్లు కూడా అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల బాధలు వింటే ఆవేదన కలుగుతోందని వాపోయారు. భారీ వర్షాలకు ఇంట్లో సామాన్లు కూడా ఒక్కటీ మిగల్లేదని చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు తారుమారు అయ్యాయని అన్నారు. బాధితులకు రేషన్ బియ్యం ఇచ్చారని... అవి ఎలా తింటారని ప్రశ్నించారు. ప్రజలు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే సీఎం చంద్రబాబు ఏం చేస్తున్నారని షర్మిల నిలదీశారు. రైల్వే శాఖ మంత్రికి లేఖ రాసినా ఎందుకు స్పందన లేదని షర్మిల అడిగారు.

రైల్వేశాఖ పట్టించుకోదా..

రైళ్లకు నీటిని విజయవాడలోనే నింపుతారని తెలిపారు. రూ. 6వేల కోట్ల ఆదాయం ఇచ్చే రైల్వేకు ప్రజల పట్ల బాధ్యత లేదా అని షర్మిల నిలదీశారు. ఏపీ ప్రజల సమస్యలు పట్టించుకోని బీజేపీతో ఉండటం ఏపీకి ఏం అవసరమో చంద్రబాబు ఆలోచించాలని అన్నారు. బుడమేరు ముంపు తప్పు మీదంటే మీదని వైసీపీ, టీడీపీ విమర్శలు చేసుకుంటున్నాయని షర్మిల ఆక్షేపించారు.

ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..

వైఎస్ హయాంలో 'ఆపరేషన్ కొల్లేరు'

గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 'ఆపరేషన్ కొల్లేరు' చేపట్టి కొంతమేర పనులు పూర్తి చేశారని గుర్తుచేశారు. ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆక్రమణలను ప్రోత్సహించారని ఆరోపించారు. కనీసం కాల్వలకు చేయాల్సిన మరమ్మతులు కూడా ఎందుకు చేయలేదని నిలదీశారు. బుడమేరు ముంపునకు అందరూ కారకులేనని విమర్శలు చేశారు. ప్రజల గురించి ఆలోచన చేసే కాంగ్రెస్ ఏపీలో అధికారంలోకి రావాలని కోరుకున్నారు. ఆక్రమణలు పూర్తిగా తొలగించి చర్యలు తీసుకోవాలని అన్నారు. వరద బాధిత కుటుంబాలకు లక్ష రూపాయల చొప్పున సహాయం అందజేయాలని షర్మిల డిమాండ్ చేశారు.

### బాధితులకు లక్ష రూపాయల సాయం చేయాలి..

ప్రజలను పట్టించుకోని ప్రభుత్వాలకు ఓటమి తప్పదని హెచ్చరించారు. ఈ విషయాన్ని గుర్తించి సీఎం చంద్రబాబు బాధితులకు వెంటనే లక్ష రూపాయల సాయం చేసి ఆదుకోవాలని కోరారు. కనీసం రూ. 15, 000 వేలు ఇప్పుడు ముందస్తుగా సాయం చేయాలని అన్నారు. పంట నష్టం కూడా అంచనా వేసి రైతులను ఆదుకోవాలని షర్మిల కోరారు.

## తెలంగాణ ఆర్థిక అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వెంటనే సహాయం అందించాలి

మొదటి పేజి తరువాయి



చైర్మన్, సభ్యులతో కూడిన ఈ సమావేశం కాసేపటి క్రితమే ప్రారంభమైంది. రైతు భరోసా, రైతు రుణమాఫీ రాష్ట్రానికి జీవరేఖ లాంటివని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భరోసాలు, అధిక భద్రతను కల్పిస్తాయని వివరించారు. కేంద్ర పథకాలను వినియోగించుకోవాలంటే తరచూ రాష్ట్రాలకు కఠినమైన నిబంధనలు విధిస్తున్నారని అన్నారు. ఫలితంగా కేంద్ర ప్రయోజిత పథకాలను పొందడంలో రాష్ట్రాలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను రూపొందించడానికి స్వయం ప్రతిపత్తిని కేంద్ర ప్రభుత్వం అందించాలని మంత్రి మల్లు భట్టి విక్రమార్క కోరారు. తెలంగాణ కీలక దశలో ఉందని.. ఆర్థికంగా, వేగంగా అడుగులు వేస్తోందని అన్నారు. గత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి రూ. 6.85 లక్షల కోట్లకు పైగా రుణభారంతో రాష్ట్రం సతమతం అవుతోందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

### దేశంలోనే తెలంగాణ యంగెస్ట్.. ది ఫ్యూచర్ స్టేట్

సెస్‌లు, సర్ చార్జీల్లో రాష్ట్రాలకు వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థూల పన్ను ఆదాయంలో రాష్ట్రాల వాటా తక్కువగా ఉందని చెప్పారు. సంక్షేమ పథకాలను బలోపేతం చేయడం కోసం మౌలిక సదుపాయాల కల్పన ద్వారా అంతరాలను పరిష్కరించడానికి అవకాశం ఉందని చెప్పారు. ఇది తెలంగాణ డిమాండ్ కాదని.. అన్ని రాష్ట్రాలకు సంబంధించినదని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

నేను ఎవరికీ వత్తాసు పలకను.... దేశం కోసమే మాట్లాడతా

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. చారిత్రక కారణాలవల్ల అసమాన అభివృద్ధి ఇ క్కడ ఉందని చెప్పారు రాష్ట్రానికి. తలసరి ఆదాయం ఎక్కువ ఉన్నప్పటికీ సంపద, ఆదాయంలో భారీ తేడా ఉందని అన్నారు. ఇలాంటి అసమానతల మూలంగానే రాష్ట్ర సాధన ఉద్యమం ప్రారంభమైందని చెప్పారు. సమాన తలసరి ఆదాయం పరిష్కారానికి మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగంపై గణనీయంగా ఖర్చు చేయాల్సి ఉందని మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు .

## జగన్ చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణం

అమరావతి: ప్రజలపై విద్వేషంతో మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. వరదలపై 10రోజుల పాటు అహర్నిశలూ శ్రమించి ఓ పెద్ద యుద్ధమే చూశానని అన్నారు. ఓ దుర్మార్గుడు నిర్లక్ష్యం ఎంతమంది పాలిట శాపమో బుడమేరు ఉగ్రరూపమే ఓ పాఠమని ఆరోపించారు. బుడమేరులో ఈరోజు(మంగళవారం) సీఎం చంద్రబాబు పర్యటించారు.

సీఎం చంద్రబాబు విజ్ఞప్తి.. ముందుకొచ్చిన ఎలక్ట్రానిక్ కంపెనీలు

బాధితులను కలిసి వారికి అందుతున్న సహాయక చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బుడమేరుకు విజయవాడ నగరం వైపు పడిన 3 గండ్లను వైసీపీ ప్రభుత్వం ఎందుకు పూడ్చలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. బుడమేరు దాల్చిన ఉగ్రరూపంతో ఈ నీరు విజయవాడ నగరాన్ని ముంచెత్తటంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పులివాగు కూడా వచ్చి ఇక్కడే కలిసిందని తెలిపారు. ఆర్మీ కూడా చేతులెత్తేసే పరిస్థితుల్లో మంత్రి రామానాయుడు నేతృత్వంలోని బృందం అహర్నిశలు పనిచేసి బుడమేరు గండ్లు పూడ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు.

బుడమేరు వరద ప్రాంతాల్లో మంత్రి నారాయణ పర్యటన

మరో మంత్రి నారా లోకేష్ వివిధ శాఖలను సమన్వయం చేస్తూ తెరవెనుక ఎంతో కృషి చేశారని అభినందించారు. బుడమేరుపై అక్రమ కట్టడాలు కట్టి రిజిస్ట్రేషన్‌లు చేసుకోవడంతో నీరు దిగువకు పారని పరిస్థితి తలెత్తిందని విమర్శలు చేశారు. ఓ దుర్మార్గుడి పాలనలో చేసిన తప్పుడు పనులతో ఇంతమంది ప్రజలు ఇబ్బంది పడ్డారని విమర్శలు చేశారు. జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన వ్యవస్థలను గాడిలో పెట్టడానికే 2 నుంచి 3రోజుల సమయ పట్టిందని అన్నారు. ఎన్నో కష్టాలు నష్టాలు ఓర్చి గండ్లు పూడ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ప్రకాశం బ్యారేజీపై కుట్రలు..

అయినా కొన్ని లీకేజీలు ఉండటంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధి లేకుండా బోట్లు వదిలి ప్రకాశం బ్యారేజీకి ముప్పు తెచ్చే కుట్రలు పన్నారని ఆరోపించారు. 10రోజులు విశ్రాంతి తీసుకోకుండా రాత్రిపగలు పని చేసిన అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు, రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్తుల ముసుగు తొలగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు మాస్ వార్నింగ్ ఇచ్చారు. నేరస్తులను నేరస్తులుగానే ప్రజలముందు నిలపెడతానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

వరద నష్టంపై అధ్యయనం..

నేర సామ్రాజ్యం విస్తరణకు రాజకీయ ముసుగు తొడిగితే ఊరుకునేది లేదని మందలించారు. వరదలపై యుద్ధంలో గెలిచినా, జరిగిన నష్టాన్ని మాత్రం పూడ్చలేకపోయామని వాపోయారు. సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి కానీ వరదలపై యుద్ధంలో ఆ అవకాశం కూడా లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..

రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తా..

అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి, అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వాహనాల స్పేర్ పార్ట్స్ కూడా వందశాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడానని వివరించారు. రేపు ఉత్తరాంధ్రలో పర్యటిస్తానని తెలిపారు. అధికవర్షాలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలిస్తానని సీఎం చంద్రబాబు చెప్పారు. విశాఖపట్నం, ఏలేరు ప్రాజెక్టు ప్రాంతాల్లో తిరిగి ఎల్లుండి నందివాడ, కొల్లేరుల్లో తిరిగి బాధితులను పరామర్శిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.



# తెలంగాణా ధీర వనిత చాకలి ఐలమ్మ మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్




కరీంనగర్ సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ స్మరించుకున్నారు.గంగాధర మండల కేంద్రంలో రజక సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా,ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ...తెలంగాణ మహిళాశక్తికి, బహుజన ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారని,తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నదని అన్నారు.ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని రవిశంకర్ కొనియాడారు.ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా వారి జయంతిని గతంలో బీఆర్ఎస్ తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ ప్రభుత్వం కూడా అధికారంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల రజక సంఘం అధ్యక్షులు, సభ్యులు, మాజీ సర్పంచ్ లు పలువురు పాల్గొన్నారు.

# అమరచింతలో డ్రై డే కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : అమరచింత పురపాలక సంఘం పరిధిలోని వార్డులలో మంగళవారం"డ్రై డే"మున్సిపల్ అధికారులు మంగళవారం డ్రైనే కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో వార్డులో జరుగుతున్న "డ్రైడే"కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, ప్రత్యేక అధికారి శ్రీ లక్ష్మప్ప, మున్సిపల్ కమిషనర్ శ్రీ నూరుల్ నజీబ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత తండా వాసులకు ప్రత్యేకంగా సూచించారు. తమ ఇండ్ల చుట్టు పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ ,మలేరియా ,టైఫాయిడ్ ,లాంటి విష జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇళ్ళముందు వర్షపు నీటిని అవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హౌస్లలో తొట్టిలలో ,టైర్ లలో ,కూలర్ లలో,నీటిని నిలువ ఉంచుకోకుండా చెల్లివేయాలని, నిలువ నీటిపై దోమలు చేరుకొని తద్వారా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. మినీ వాటర్ ట్యాంక్ ని శుభ్రం చేయించారు. మరుగు కాలువలను శుభ్రం చేయించి స్ప్రే చేయించి,బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. ఎవరికివారుగా తమ ఇంటి చుట్టూ పరిసర ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు తాండవాసులకు ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నర్వలో గ్రామ స్థాయి సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : నారయణ పేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామం లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలతో మాట్లాడుతూ భక్త నియోజకవర్గం లో బిజెపి ప్రాథమిక సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రతి గ్రామంలో ఎంపిటిసిలు వార్డు సభ్యులు సర్పంచులు బిజెపి వారై ఉండాలని అందుకోస కార్యకర్తలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తవారితో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలను సూచించారు. నర్వ మండలం లోని పలు గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల బిజెపి నాయకులు సిద్దన్న నగేష్ నరసింహ రెడ్డి సత్యాన్న కుర్వ నాగరాజు చాకలి శ్రీను ముష్టి వెంకటేష్ సతీష్ శివ కొట్టం బలేశ్వర్ రెడ్డి అంజన్న లింగన్న ప్రభాకర్ తదితరులు బీజేపీ గ్రామ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల 30 కోట్ల రుణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాఫీ చేయడం పై చేనేత కార్మికులు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు 30 కోట్ల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి చిత్ర పటానికి మంగళవారం యూనియన్ బ్యాంక్ వద్ద అమరచింత కాంగ్రెస్ పార్టీ నాయకులు చేనేత కార్మికులు పాలాభిషేకం నిర్వహించారు.మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ ఆదేశాల మేరకు చేయడం పాలాభిషేకం నిర్వహించిన ట్లు మండలాధ్యక్షుడు కేజీ మహేందర్రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి విష్ణు మాజీ ఎంపిటిసి తిరుమలేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం శ్యాం కుమార్ పోసిరి గారి విష్ణు హనుమంతు నాయక్,కార్యకర్తలు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తుంపెర అంగన్వాడి కేంద్రంలో పోషకాహార మాసోత్సవం



నార్వల సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : మండలం పరిధిలోని తుంపెర గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం 1 లో మంగళవారం పోషకార మాసోత్సవాన్ని అంగన్వాడీ కార్యకర్త సుజాత నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నారుల తల్లులు, గర్భవతులు, బాలింతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాల ఉపయోగాలను వారికి తెలిపారు. పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. సమతుల ఆహారం తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కార్యకర్త సుజాత కోరారు.

# పంట నష్టం అంచనాలను త్వరితగతిన పూర్తి చేయండి

## -సమస్యలు విన్నాను.. మీకు నేనున్నానంటూ భరోసా

## -రైతులను ఆదుకుంటాం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : వరద వల్ల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం అన్నిరకా లుగా ఆదుకొంటుందని రైతులకు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హామీ ఇచ్చారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం తోటరావులపాడు, చింతలపాడు, ఏటూరు గ్రామాల్లో సౌమ్య పర్యటించారు. ముంపునకు గురైన పంట పొలాలను సందర్శించి రైతులను పరామ ర్శించారు. మండలంలోని ప్రజలను, రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. వరద ముంపు వల్ల ఆవులు, గేదెలకు పచ్చ, ఎండు గడ్డి కరువైందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తరఫున సిద్ధం చేసిన టీఎంఆర్‌ను పశుసంవర్ధక శాఖ అధికారులు అందజేయనున్నట్లు



తెలిపారు. భారీ వర్షాలు,వరద ఫలితంగా ప్రజలు, రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, రైతులు అధైర్య పడవద్దని పంట నష్టం అంచనా వేసి పూర్తిస్థాయి పరిహారం అందజేయాలన్నారు. నివేదికను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సీఎం చంద్రబాబు, కలెక్టర్‌కు అందజేసి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హసన్ పర్తి సీఐ కి ఘన సన్మానం



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ చేరాలని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే నందించి శాలువాతో సన్మానించిన జ యగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రభాకర్ ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రామంచ మధుకర్, జయగిరి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు రేణుకుంట్ల ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ నాయకులు తోపేల రమేష్, కొత్తకొండ వెంకటేష్ గౌడ్, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, రేణు కుంట్ల జెండర్, రేణు కుంట్ల సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వరద బాధితులకు బియ్యం వస్త్రాలు నిత్యవసర వస్తువులు పంపిణీ



రేపల్లె సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : సమాజ సేవలో ఎప్పుడు ముందు ఉండే మౌంట్ ఫోర్ట్ స్కూల్, రేపల్లె యాజమాన్యం వారు మరొకసారి తమ సేవాభావన్ని మరొకసారి చాటిచెప్పారు. ఇటీవల వరదల వల్ల నష్టపో టీవీయిన భట్టిప్రోలు మండలం పెసరలంక పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, పరిసర ప్రాంత వాసులకు మరియు మౌంట్ ఫోర్ట్ హై స్కూల్ నందు చదువుతున్న వరద ముంపునకు గురి అయిన విద్యార్థులకు పాఠశాల తరపున వరద బాధితుల సహాయార్థం నిత్యవసర సరుకులు, 5కేజీల బియ్యం మరియు దుస్తులతో కూడిన కిట్లను అందించడం జరిగింది. అంతేకాక పాఠశాలలోని పనిచేస్తున్న దిగువ తరగతి వర్కర్స్ కి కూడా ఈ కిట్లనిట ఇవ్వటం జరిగింది. ఈ సమాజ సేవలో భాగంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ వంతు సాయంగా ఒక్కరోజు తమ జీతాన్ని యాజమాన్యం వారికి ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్ గారు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొని తమ సహృదయతను చాటుకున్నారు...

# వరద ముంపునకు గురైన కృష్ణా నది లంక గ్రామాలలో కేంద్ర బృందం ఈనెల 11వ తేదీన పర్యటన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.



రేపల్లె సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : కేంద్ర బృందం పర్యటన ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ మంగళవారం లంక గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. కేంద్ర బృందం ఏ ప్రాంతాల్లో పర్యటిస్తుందో పరిశీలించారు. వేమూరు, కొల్లూరు, రేపల్లె, బట్టిప్రోలు మండలాల్లోని గ్రామాలలో దెబ్బతిన్న గృహాలు, పంటలను ఆయన పరిశీలించారు. తరచూ ముంపునకు గురవుతున్న సుగుణలంక చప్టా దిగువకు ఉండడంతో పరిశీలించారు. ఈపురులంకలో ఇప్పటికీ నీళ్లలోనే ఉండి పూర్తిగా దెబ్బతిన్న అరటి, పసుపు, బూడిద గుమ్మడి పంటలను పరిశీలించాలి. అరవింద వారధిలో నీటి ప్రవాహం, సమీపంలోనే కృష్ణా నది గట్టుకు గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు.ఆవులువారిపాలెంలో పూర్తిగా దెబ్బతిని మునిగిపోయిన కొల్లూరు రాధా కృష్ణమూర్తి గృహాన్ని పరిశీలించారు. ఇంట్లోకి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు అందుతాయని హామీ ఇచ్చారు. వరద దాటికి కరకట్ట బలహీనపడి లీక్ అవుతున్న ఓలేరు కరకట్ట పల్లెపాలెం, ఓలేరు తూర్పు పల్లెపాలెం కరకట్టలను పరిశీలించారు. రేపల్లె మండలం రావిఅనంతవరం కరకట్టలను పరిశీలించారు. భట్టిప్రోలు మండలం కనగాల ప్రధాన కాలువ పక్కనే నీట మునిగిన వరి పంట పొలాలను పరిశీలించారు. పంటలు సాగు చేస్తూ నష్టపోయిన వారందరిని సర్వేలో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నీట మునిగిన పంటలు, గృహాలన్నిటికీ నష్టపరిహారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి నష్టం అంచనాలను నమోదు చేసుకోవాలని ఆయన ఆదేశించారు. వరద విపత్తుతో ముంపునకు గురైన లంక గ్రామాలలోని ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. -క్రాప్ లో పంటలు నమోదు కాకపోయినప్పటికీ నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలన్నారు. కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలను సైతం సర్వే బృందాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. ఆయన వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రేపల్లె, చీరాల ఆర్డీవోలు హేలా షారోన్, సూర్యనారాయణరెడ్డి, ఆయాశాఖల జిల్లా అధికారులు,పాల్గొన్నారు.ం

# గాంధీనగర్ వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : హసన్ పర్తి: గాంధీనగర్ అసోసియేషన్ అధ్యక్షులు దీకొండ బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు మహా అన్నదాన కార్యక్రమాన్ని లావణ్య చికెన్ సెంటర్ అధినేత గోపరాజు యాదగిరి లక్ష్మి మరియు వారి కుమారుడు రాజేష్ లాస్య అన్నదాన దాతలుగా నిర్వహించడం జరిగింది.ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించి నందుకుగాను గోపరాజు యాదగిరి కుటుంబ సభ్యులు గాంధీనగర్ పక్షాన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ మహా అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెల్లి వెంకటస్వామి,చెన్నూరి శ్రీనివాస్, చెన్నూరి శ్రీకాంత్, ఆరెల్లి నాగరాజు, ఎలిగేటి వెంకటేశ్వర్లు, హసన్పర్తి మండల మీడియా పాయింట్ అధ్యక్షులు ఎలక రాజు సదానందం,కనుకుంట్ల సతీష్, వలస జ్ఞానేశ్వర్, కుంభాకర్ అరవింద్, సాయి కిరణ్ ,నల్ల కిరణ్, ఓం ప్రకాష్, శ్రీకాంత్, పవన్, రాహుల్, సాయి చరణ్, వలసశివ, భరత్ ,అఖిల్,కార్తీక్, శివ, సిద్ధు, స్వాత్విక్, రిత్విక్ మరియు కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# షీ టీం అవేర్నెస్ ప్రోగ్రాం





పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : బీహెచ్ఈఎల్ టౌన్షిప్ నందు విద్యా భారతి స్కూల్లో 8, 9 మరియు 10 తరగతులకు,ఈరోజు షీ టీం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ రాజు వచ్చారు, విద్యార్థులందరికీ సెల్ ఫోన్ పైఅవగాహన పెంపొందించుకుంటూ సమాజంలో జరుగుతున్నటువంటి ఫోన్ స్కామ్స్ గురించి అలాగే ఫోను వాడకం వల్ల జరిగే ప్రమాదాలు,మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన రాయిత్యం పెంపొందిస్తూ, మహిళలపై జరుగుతున్న అత్యాచారాల గురించి ఎదుర్కొంటున్న సమస్యల గురించి,వాటి పైన పరిష్కారం గురించి చక్కగా వివరించి చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమానికి రాజు ఏఎస్ఐ, వెంకటయ్య హెచ్ సి, శివకుమార్ పిసి, రామ్ చంద్రయ్య పి సి, కిరణ్ కుమార్ పిసి, అనిత స్కూల్ ప్రిన్సిపల్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆత్మ గౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అని కొనియాడిన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు -ఎమ్మెస్ రాజ్ ఠాకూర్...



రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : పెద్దపల్లి జిల్లా రజక సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్, అడిషనల్ డీసీపీ ఫర్ అడ్మిన్ సి రాజు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, పెద్ద ఎత్తున నినాదాలు చేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆత్మ గౌరవానికి ప్రతీక, తెగింపుకు నిలువెత్తు నిదర్శనం రజాకారులను విసునూరు దొరలను ఎదిరించి, కొట్లాడి ఆత్మగౌరవానికి ప్రతీక ఎగురవేసిన ఆడబిడ్డ వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో అణగారికిన వర్గంగా ఉన్న రజక జాతి అభ్యున్నతి కొరకు ప్రతి ఒక్కరు పని చేయాలని, తప్పకుండా రామగుండం నియోజకవర్గం లో ఉన్నటువంటి ప్రతి సమస్యను పరిష్కరించి రజకుల పెద్దన్నగా ముందుంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ్ ఠాకూర్, అడిషనల్ డీసీపీ సి.రాజు ,రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ ,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు కార్పొరేటర్ బొంతల రాజేష్, 44వ. డివిజన్ కార్పొరేటర్ ముస్తఫా, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీటి బాలరాజు, కార్పొరేటర్ కలవల శిరీషసంజీవ్, బీసీ సెల్ కార్పొరేషన్ అధ్యక్షులు గట్ల రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారాపు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు మామిడి సతీష్, గడ్డం శ్రీనివాస్, జనగామ సాయిలు ,వెదిర కొండయ్య, బండి లక్ష్మణ్ ,ఇజ్జగిరి కొమురక్క ,దావనపల్లి రాజేశం, కరాటే రాజేశం, నగునూరి శంకర్, పూసల లింగమూర్తి, గూడేపు రామచందర్ ,జాలిగపు ఐలయ్య ,నడిగట్టు పోచం ,స్వరూప, ముక్కెర శ్రీనివాస్, పూసాల కృష్ణ, మామిడి కుమార్, వడ్లూరి దేవయ్య ,రాగుల రమేష్, వైనాల సతీష్, జాలిగం అశోక్ ,మాచర్ల రవికాంత్, రామడుగు రాములు, పైడి రాజయ్య,పాల్గొన్నారు.

# వరద బాధితులకు పశువుల దాన పంపిణీ



రేపల్లె సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :రేపల్లె మండలం లోని వరద ప్రభావిత ప్రాంతాలైన పెనుముడి పల్లెపాలెం మరియు రావిఅనంతవరం చోడాయపాలెం ఎస్ టి కాలనీ, పిరట్లాంక ఎస్టీ కాలనీ గ్రామాలలో పశు పోషకులకు ఈ రోజు ప్రభుత్వం ద్వారా పశుసంవర్ధక శాఖ వారి ద్వారా జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి ఆదేశాలతో రేపల్లె సబ్ డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్. నాంచారయ్య గారి సారద్యం లో పశు పోషకులకు, రైతులకు పశువుల దాన ని పంపిణీ చెయ్యటం జరిగినది అని తెలియచేసారు.3 గ్రామాలలో కలిపి వరద ముంపునకు గురి కాబడి పచ్చి మేత, ఎండు గడ్డి కొరత వున్నా చోట వున్నా 198 పశువులకు మరియు 300 సన్న జీవాలకు 2.2 మెట్రిక్ టన్నులు దాణా ని పంపిణీ చేస్తున్నాము అని ఇప్పటివరకు 2.2 మెట్రిక్ టన్నులు టి ఎం ఆర్ (సంపూర్ణ మిశ్రమ దాణా ) అందించి వున్నాము. అని అన్ని పశువులకు ఈ గ్రామల లో అనిమల్ హెల్త్ క్యాంప్స్ పెట్టి వాక్సినేషన్ మరియు అనారోగ్యం గా వున్నా పశువులకు వైద్యం చేసాము అని మండలం లో ఎక్కడ కూడా పశు ప్రాణ నష్టం జరగలేదని మండల పశువైద్యాధికారి డాక్టర్. ఎ. ప్రవీణ్ కుమార్ తెలియచేసారు...ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది రత్నం , ఏ హెచ్ఏ చర్మన్ వంశీ, విఆర్ఓ ఉప్పాల శ్రీనివాస్ మురళి రైతులు పాల్గొన్నారు...

# తెలంగాణ టీపిసిసి అధ్యక్షుని కలిసిన విసం సురేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ 4వ అధ్యక్షులుగా నూతనంగా నియమించబడిన ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలం అనిల్ రెడ్డి, మరియు మాజీ మార్కెట్ డైరెక్టర్ విసం సురేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మార్త రవీందర్,కలవడం జరిగింది అనంతరం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన అధ్యక్షుడి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టం చేయాలనీ,అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ పార్టీ కార్యాచరణ ముందుకు వెళ్ళాలని కోరుకుంటున్నాను అని తెలియజేశారు

## మండపాల వద్ద నిర్వహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### సీ ఐ ప్రకాష్ గౌడ్



చొప్పదండి, సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : చొప్పదండి మండల పరిధిలో గల గ్రామాలలో మరియు స్థానిక పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా నిర్వాహకులకు సి ఐ ప్రకాష్ గౌడ్ కొన్ని సూచనలు చేశారు.సి ఐ మాట్లాడుతు..వినాయక మండపానికి దగ్గరలో విద్యుత్తు సరఫరా చేసే వైర్లు ఉంటాయని,వర్షం పడుతున్నప్పుడు ఇనుప పైపులు మండపాలకు ఉంటే కరెంట్ షాక్ కొట్టే అవకాశం ఉన్నందున ముందుగానే చెక్ చేసుకుని జాగ్రత్తలు తీసుకుంటూ మండపలను మెయింటైన్ చేయాలని చెప్పారు.అదేవిధంగా మండపాలకు వచ్చే స్త్రీలు యువతులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుడికి పూజలు సమర్పించే వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు.నిమజ్జనం సమయంలో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో దారి మధ్యలో విద్యుత్ వైర్లకు తగిలే ప్రమాదం ఉన్నంతన తగిన జాగ్రత్తలు పాటించాలి మరియు కాలువలు చెరువుల వద్ద నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి ఎస్ ఐ అనుష పోలీస్ సిబ్బంది,వినాయక మండపాల నిర్వాహకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 600 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



రేపల్లె సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : రేపల్లె రూరల్ మండలం లంకెవానిదిబ్బ గ్రామంలో అసిస్ట్ సంస్థ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో కే ఎన్ ఏ ఫౌండే ష న్ హైదరాబాద్ వారు మరియు వారి సహకారంతో కృష్ణానది వరదల వలన మరియు వర్షాల వలన పనులు లేక ఇబ్బందులు పడుచున్న 600 అగ్నికుల క్షత్రియ కుటుంబల వారికి నిత్యావసర సరుకులు ఆయిన బియ్యం 10 మంచి నూనె సంతూర్ సబ్బులు – 2 చొప్పున పంపిణీ చేసిన శ్రీ అనగాని శివప్రసాద్, అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరక్టర్ . రామారావు, పంతాని మురళిధరరావు, కోపనాతి రాజశేఖర్, తాతా ఏడుకొండలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు...

## వరద బాధితులకు వి ఆర్ ఓ సమస్త నిత్యవసర వస్తువులు అందజేత

రేపల్లె సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : రేపల్లె మండలం లోని వరద ముంపుకు గురి అయిన ప్రాంతాలు బొబ్బర్లంక 72 కుటుంబాలకు (విఆర్వో) విలేజ్ రీకన్స్ట్రక్షన్ ఆర్గనైజేషన్– గ్రామ పునర్నిర్మాణ సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ ఫాదర్ వేళాంగిణి రాజు ఎస్ జె, మరియు అసోసియేట్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ ఎస్ జె సహాయ సహకారాలతో మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ గారి సోదరులు శ్రీ శివప్రసాద్ గారు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, 3 కేజీలు కందిపప్పు, 2 ప్యాకెట్ల నూనె, 2 కేజీల పచ్చళ్ళు మరియు 2 శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ వారు, పంతాని మురళీధరరావు, తాత ఏడుకొండలు, కోపనాతి రాజశేఖర్, కేసన రామకృష్ణ మరియు బొబ్బర్లంక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ

### శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు పీడిత వర్గాల ప్రతీక అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత భూ స్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయురాలు కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహనీయులను గుర్తించింది, జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించింది. మన అస్తిత్వానికి మనం ఇచ్చే సముచిత గౌరవం అంటే ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టించడం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమానికి, ఉద్యమ చరిత్ర విశ్వ వ్యాప్తం అ య్యింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనీస వేతనాల సవరణ పై అంతర్జాతీయ కార్మిక సంస్థ తో సమావేశమైన కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్....



రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : సోమవారం హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయంలో కనీస వేతనాల సవరణ పై ఏర్పటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ కో ఆర్డినేషన్ కమిటీ తో సమావేశమై వివిధ విషయాలపై చర్చించారు . ముఖ్యంగా దేశంలో మొదటిసారి ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా అంతర్జాతీయ కార్మిక సంస్థ స్టడీ ప్రకారం మినిమం వేజెస్ పై అధ్యయనం చేయలేదని, మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కోసం మొదటి సారి అంతర్జాతీయ కార్మిక సంస్థ సూచనలు తీసుకొని, వాటి పై సమగ్రమైన నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కార్మిక సంస్థ వెజ్ స్పెషలిస్ట్ అనూప్ ,అంతర్జాతీయ కార్మిక సంస్థ డైరెక్టర్ రంజిత్ ప్రకాష్ , సేస్ నుండి అర్చన , అసిస్టంట్ లేబర్ కమిషనర్ జాజూ , ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి అర్.డి చంద్ర శేఖర్ , ఐఎన్టియుసి క్యంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే తండ్రి కృష్ణారెడ్డి దశదిన కర్మ లో పాల్గొన్న ఐ ఎన్ టి యు సి నాయకులు



ఆత్మకూర్ వనపర్తి జిల్లా సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణ రెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం ధమగ్నాపూర్ గ్రామంలో కృష్ణారెడ్డి దశదినకర్మ (సంతాప సభను నిర్వహించారు) ఈ కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి నాయకులు హాజరయ్యారు. ఐ ఎన్ టి యు సి తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ బోరింగ్ శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గంగు మాధవరెడ్డి మండల అధ్యక్షులు కృష్ణ దాసు, మదనపురం అధ్యక్షులు ఎండి జమాన్ జమాల్. ప్రభుదాస్. సౌరన్న. సోమ్లా నాయక్. ఎండి ఫయాజ్. మరియు కొత్తకోట మాజీ వార్డ్ మెంబర్ జనంపల్లి సుభాష్, దేవరకద్ర నియోజకవర్గ జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు కీ” ‘శే ‘కృష్ణారెడ్డి చిత్రపటానికి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు

## జిల్లా మత్స్యకారుల సంఘం కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వెంకటేష్,శేఖర్



చొప్పదండి, సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు,ఉపాధ్యక్షులుగా చొప్పదండి మండల కేంద్రానికి చెందిన పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర మత్స్య కారులు, మత్స్య కార్మిక సంగం( టి ఎం కె ఎం కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్లో జరిగిన జిల్లా జనరల్ బాడీ ఎలక్షన్ లో ఎన్నికైనట్లు గా తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మికుల సంగం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పిట్టల వెంకటేష్, నూనె శేఖర్ లు తెలిపారు.ఈ సందర్భంగా చొప్పదండి ముదిరాజ్ సంఘం మత్స్యకారులు, తమ చెరువులు, కుంటలు కబ్జాలకు గురవుతున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన హైడ్రా ను, రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేసేలా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేల్లెల బాలకృష్ణను కోరారు. ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు వెంకటేష్, శేఖర్ లు మాట్లాడుతూ జిల్లాలో తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘాన్ని మరింత బలోపేతం చేసి, మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, తమ నియామకానికి సహకరించిన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణకు, జిల్లాలోని మత్స్యకారులు, కార్మికులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పిట్టల సంపత్, ఘన వేణి లచ్చయ్య, తామర మల్లేశం, నరసయ్య, బినవే ని మల్లేశం అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం: డాక్టర్ ప్రియదర్శిని.



పొన్నూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : క్రమం తప్పకుండా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేయించడంతో అంగవైకల్యం దూరమవుతుందని ఫిజియోథెరపీ డాక్టర్ జి. ప్రియదర్శిని అన్నారు. స్థానిక భవిత సెంటర్లో ఫిజియోథెరపీ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. ఆరుగురు చిన్నారులకు ఫిజి యోథెరపీ వైద్యం చేసి తల్లిదండ్రులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కేంద్రం ఉపాధ్యాయురాలు బి. విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వంపై ఆశతో ఉన్నా..

### కౌలు రైతు పొన్నగంటి శ్రీనివాసరావు.



పొన్నూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : కౌలుకు సాగు చేసిన 20 ఎక. రాల్లో 15 ఎకరాలు వారం రోజుల కిందటే నీట మునిగింది. ఎకరాకు రూ.12 వేలు నుంచి 15 వేలు వరకు ఖర్చు చేశా. వరి పైరు కుళ్లిపోతుంది. గత ఏడాది తుపాను ప్రభావంతో పంట నీట మునిగింది. అప్పటి వ్యవసాయశాఖ సిబ్బంది జాబి తాలో పేరు కూడా నమోదు చేయలేదు. అప్పట్లో ఎకరానికి రూ.20 వేలు వరకు నష్టపోయా. అప్పటి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయలేదు. ఈ ప్రభుత్వమైనా అదుకుంటుందని ఆశతో ఉన్నానని గుంటూరు జిల్లా నిడుబ్రోలుకు చెందిన కౌలు రైతు పొన్నగంటి.శ్రీనివాసరావు సోషల్ మీడియా ద్వారా కోరారు.

## పరెడ్డి వెంకాయమ్మ 12వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు



జీలుగుమిల్లి సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో పరెడ్డి వెంకయ్యమ్మ వారి పన్నెండవ వర్ధంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం రాజా హాస్పిటల్ వారితో ఉచిత వైద్య శిబిరం ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంక్ ఆఫ్ ఇండియా రోడ్డులో డాక్టర్ .ముప్పన రాజారెడ్డి, డాక్టర్ ముప్పన సుష్మ , డాక్టర్ జె .జ్ఞనేశ్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష



స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో ఘనంగా వర్ధంతి జరుపుతూ నిరుపేద కుటుంబానికి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 400 మంది రోగులకు గుండె, మూత్ర కోశ, నరాల, ఎముకల, గైనకాలజి సంబంధిత రోగులకు జనరల్ సర్జన్, జనరల్ ఫిజీషియన్ వైద్యులు వైద్య సేవలు అందించి సలహా ఇచ్చారని, అలాగే ఈసీజీ, రక్త పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, పి.లక్ష్మి రెడ్డి , శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, చౌదర్ రెడ్డి, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమాలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన దళిత సంఘాల నాయకులు.....



రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : స్థానిక గోదావరిఖని బస్టాండ్ ఆవరణలో దళిత సంఘాల ఆధ్వర్యంలో కీర్తిశేషులు మాజీ మంత్రి మాతంగి నరసయ్య, మాజీ ఎమ్మెల్యే మాలం మల్లేశం విగ్రహాలను త్వరలో ఆవిష్కరణ చేస్తున్నాను అని ప్రకటించినందుకు, డైనమిక్ ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ కి కృతజ్ఞతలు తెలియజేసిన దళిత సంఘాల నాయకులు. కోటగిరి పాపయ్య మాట్లాడుతూ, ఎమ్మెల్యే అడగగానే కర్ణుని వలె వరాలు ఇస్తూ ఈ ప్రాంతంలో ఎనలేని కృషిచేసిన దళిత సంఘాల ఎమ్మెల్యేల విగ్రహాల ఆవిష్కరణకు అంగీకారం తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు .20 సంవత్సరాల నుండి ఎవరు చేయలేని పనులను అడగగానే ఒప్పుకున్నా యంగ్ డైనమిక్ ఎమ్మెల్యేకి , కోటగిరి పాపయ్య, దాసరి ఎల్లయ్య , కోటేశ్వరరావు ,కనుకుంట్ల రమేష్ , దేవి లచ్చయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు వడ్లూరు శ్రీనివాసు, ఉప్పులేటి పర్వతాలు, కన్నూరి ధర్మేందర్, కాంపెల్లి స్వామి,పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ వి యూత్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ..



పొన్నూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : పొన్నూరు పట్టణంలోని 2వ వార్డు శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమను మంగళవారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయండి మహాప్రభో..



పొన్నూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :గుంటూరు జిల్లా పొన్నూరు మండలం మాచవరం గ్రామంలోని ప్రధాన రహదారి గుంతల మయంగా మారి ప్రయాణానికి ఆటంకంగా మారింది. ఈ రహదారి నుంచి పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గ్రామ అధికారులు సమస్యలు పరిష్కరించాలి..

## ఎమ్మెల్యే గారు స్పందించండి.



పొన్నూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారి తుంగభద్ర వంతెన పక్కన రోడ్డు గుంత పడి ప్రమాద బరితంగా మారింది. నెలలు తరబడి ఈ సమస్య పదిలంగా ఉన్న స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ గుంత వద్ద పదుల సంఖ్యలో వాహన చోదకులు పడి గాయాలు పడిన సందర్భాలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై దృష్టి సారించి పరిష్కరించాలని పట్టణ ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నీ కలిసిన భద్రాద్రి జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు



ఎటపాక సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా క్రీడాకారులతో తలపడి భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను మరియు వీసా ఖర్చులకు గాను, రెండు లక్షల రూపాయలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా కు చెల్లించవలసి ఉంది. క్రితం మాల్టా దేశంలో అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనుటకు రెండు లక్షల 50వేల రూపాయలు అవసరమవగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఎన్నో వ్యయ ప్రయాసలతో కూడి సమకూర్చి పంపించడం జరిగింది. ఈసారి సౌత్ ఆఫ్రికా లో జరిగే పోటీల కోసం అవసరమయ్యే రెండు లక్షల రూపాయలను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి గారి కలిసి అభ్యర్థించి నివేదించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) మోడెం వంశీ( ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఫైర్ ప్రెయర్ టీం నూతన కమిటీ ఎన్నిక



టి నరసాపురం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టి. నరసాపురం : మండలంలోని మర్రిగూడెంలో షాలేము గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షులు కురసం నిరీక్షణరావు అధ్యక్షతన స్తానిక చర్చినందు సోమవారం ఫైర్ ప్రెయర్ టీం 4వ వార్షికోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కమిటీ నూతన అధ్యక్షులు గా పాస్టర్ జి. జ్నాన్ రాజు, గౌరవ అద్యక్షులు గా పాస్టర్లు సిహెచ్ హెూషేయ, కె. నిరీక్షణరావు, కార్యదర్శి వై. పాల్ చిన్నారావు, కోశాధికారి సిహెచ్ రమేష్ లు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులు అందరూ కలసి ఎంపికైన నూతన కమిటీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర ఎన్ సిసి పొలిటికల్ వింగ్ అధ్యక్షులు రెవరెండ్ ఎం. కరుణాకర్ ప్రసంగించారు. యేసుక్రీస్తు భూమి మీద శాంతి స్థాపన కోసం వచ్చారని క్రస్తవ విశ్వాసులు సమాజ శాంతి స్థాపనకు కృషి చెయ్యాలన్నారు. నూతన అధ్యక్షులు జ్నాన్ రాజు మాట్లాడుతూ కమిటీ అబివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం దేశంకోసం, విజయవాడ వరదబాదితుల క్షేమం కోసం ప్రార్ధన చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు టి. ప్రసన్న, టి. అకుల, దదాను, జాన్, మీకా, ప్రసాద్, జోయల్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబెద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ అభివృద్ధికి కొరకు నిధులు కేటాయించాలని కోరిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలియజేశారు

## జిల్లా వ్యాప్తంగా పారిశుధ్య కార్యక్రమాలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అంటువ్యాధులకు గురికాకుండా చర్యలు



కుక్కునూరు సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం భారీ వర్షాల కారణంగా జిల్లాలో అనేక గ్రామాలు నీటమునిగి బురదమయం అవ్వడంతో జిల్లా వ్యాప్తంగా రెండు వారాలపాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఏవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారో పరిశీలించడానికి మంగళవారం ఆకస్మికంగా కుక్కునూరు మండలం వచ్చారు. సందర్భంగా గ్రామంలో అనేక ప్రాంతాలు సందర్శించిన డీపీఓ త్రాగునీటి స్కీంని పరిశీలించి దగ్గిరలో ఉన్న ప్రధాన వాల్వ్ ఛాంబర్ తనిఖీ చేసారు. చుట్టుప్రక్క ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చలార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 5 వందల 47 గ్రామ పంచాయతీలలో 547 పారిశుధ్య టీంలు వేసి నిరంతరం మురుగునీటి కాల్వలు శుభ్రపర్చడం, చెత్తకుప్పలు తొలగించడం, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని కచ్చా డ్రైన్స్ తీసి తొలగించడం చేస్తున్నామని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులున్నాయని, తగినన్ని శానిటేషన్ మెటీరియల్స్ సిద్ధం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్సులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కమీషనర్ పంచాయతీ రాజ్ కార్యాలయం నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి వెంకట ప్రసాద్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజావుల్లా, విస్తరణ అధికారి నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి మోహనరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు బాధ్యతలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలోని స్త్రీ శక్తి భవన్ లో పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులు, వరి ధాన్యం సేకరణ కేంద్రాల్ల చెల్లింపు ల విషయంపై జిల్లా మహిళా సమైక్య సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల సభ్యులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, స్థానిక సంస్థలతో పాటు ఆదర్శ పాఠశాలల నిర్వహణ మెరుగుపరచాలని ఉద్దేశంతో



పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరుగు తుందన్నారు. ప్రస్తుతం గ్రామీణ పాఠశాలకు పంచాయతీరాజ్ శాఖ పట్టణ పాఠశాలకు మున్సిపల్ పరిపాలన శాఖకు బాధ్యతలు అప్పగించడంతో పాఠశాల ఆవరణలో మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పెట్టడం సమస్యగా మారిందని ఆయన అన్నారు. పాఠశాల పారిశుధ్యం పై అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి పాఠశాలల నిర్వహణ బాధ్యతను అప్పగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, దీనికి పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాలు పాఠశాల నిర్వహణ బాధ్యతలను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రతినెల 3 వేల నుండి 20 వేల రూపాయల వరకు పాఠశాలల నిర్వహణ నిమిత్తం చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మంజూరైన అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులకు పూర్తి చెల్లింపులు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పనులు పూర్తి అయ్యి, ఎంబి (మెజర్మెంట్ బుక్) రికార్డు పూర్తయిన వారికి తప్పనిసరిగా చెల్లింపులు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో 2021 రబీ నుండి 5 సీజన్లుగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను నిర్వహించిన మహిళా సంఘాలకు రావలసిన సర్వీస్ ఛార్జీలకు (కమిషన్) సంబంధించి 2 కోట్ల 47 లక్షల రూపాయలను మంజూరు కావడం జరిగిందని, వీటిని మహిళా సంఘాలకు చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని, ఆసక్తిగల మహిళలు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, ఏపిడి సరోజ, డిపిఎం రామమూర్తి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలవేలు తో పాటు వివిధ మండలాల మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

# టిడిపి నేత కానగల పురుషోత్తం మృతి



నార్పల **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** టిడిపి నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు కానగల పురుషోత్తం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సోమవారం అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై మృతి చెందారు. టిడిపి విజయం కోసం సుశిక్షితుడైన సైనికుడిలా పనిచేసేవారని పేరు పొందారు. పురుషోత్తం మృతి పట్ల పలువురు టిడిపి నేతలు సంతాపం ప్రకటించారు. వైయస్సార్సీపి సీనియర్ నాయకులు నార్పల సత్యనారాయణ రెడ్డి, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసా నాయుడు స్థానిక టిడిపి నాయకులు ఆకుల ప్రసాద్, ఆకుల విజయ్ కుమార్ బాబు, ఆకుల కిషోర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వైయస్సార్సీపి నాయకులు లోకనాథ్ రెడ్డి మృతుని కుటుంబాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# సెప్టెంబర్ 11 రోజు బుధవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో జరిగే ధర్నా విజయవంతం చెయ్యండిలిలి



**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గాడిచర్ల రాజశేఖర్ మాట్లాడుతూ నాడు బీజేపీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి 2023 సెప్టెంబర్ లో నిరాహార దీక్షలు చేసి రెవిన్యూ డివిజన్ బస్ డిపో సాధించినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిఅడ్డుకోవడం కోసమే పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళ శిశుసంక్షమా శాఖమంత్రి ఇంప్లెంటేషన్ కాకుండా అడ్డుకోవడం వలన బీజేపీ మండలపార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11 బుధవారం రోజున ఉదయం 11 గంటలకు ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ బస్ డిపో అగ్నిమాపాక కేంద్రం ఇంప్లమెంటేషన్ కోసం ఏటూరునాగారం బస్ స్టాండ్ సెంటర్ తెలంగాణ విగ్రహం ముందు ధర్నా చేయవలసివస్తున్నది ధర్నాలో బీజేపీ పార్టీ రాష్ట్ర జిల్లా మండల మోర్చాలా నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరుతున్నాను

## వైభవోపేతంగా గణనాథునికి నిమజ్జనానికి తరలింపు



నార్పల **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని బాలనాగి గారి కాలనీలో కొలువై భక్తాదులతో ప్రత్యేక పూజలను అందుకున్న గణనాథుడు మంగళవారం రోజు వైభవోపేతంగా నిమజ్జనానికి తరలి వెళ్లాడు. కాలనీకి చెందిన యువత కేరింతలు, రంగోలి సంబరాలతో మంగళ వాయిద్యాలతో భారీ ఊరేగింపుతో గణనాథునికి నిమజ్జనానికి తరలించారు. ప్రధాన రహదారిలో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో భక్తాదులు మొక్కులు చెల్లించుకున్నారు.

## మెదక్ ఎంపీ "రఘునందన్ రావుచేతుల మీదుగా మొదటిసారి బీజేపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న "వడ్ల నందు..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** వికారాబాద్ నియోజకవర్గ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకునేలా ప్రణాళికతో పనిచేయాలని ఉద్యమకారులకు కచ్చితంగా గుర్తిపు బీజేపీ పార్టీ ఇస్తుందన్నారు. ఉద్యమంలో పనిచేసిన వారికి ఉన్నతమైన స్థానాన్ని కల్పించే మంచి వేదిక బిజెపి పార్టీ అని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని కితాబు పలికారు.

# ఇండియన్ పారా క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో శివ కోటి అద్భుత ప్రదర్శన

## విజేతగా గెలాక్సీ జేయంట్స్





నందలూరు, **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ లో ఈనెల 6, 7, 8 తేదీలలో జరిగినటు వంటి జాతీయస్థాయి ఇండియన్ పారా క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో గెలాక్సీ జేయట్స్ జట్టు విజేతగా నిలిచినట్టు, ఆ జట్టుకు వైస్ కెప్టెన్ గా విజయంలో కీలక పాత్ర వహించిన నందలూరు మండలం అరవపల్లి కి చెందిన డిజబుల్డ్ భారత్ జట్టు ఆటగాడు శివకోటి తెలిపాడు. ఈ సందర్భంగా శివకోటి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో మొత్తం 6 జట్లు పాల్గొనడం జరిగిందని,ఫైనల్ మ్యాచ్ లో నేను ప్రాతినిధ్యం వహిస్తున్న గెలాక్సీ జెయంట్స్ మరియు థండర్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ భరితమైన పోరులో మూడు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించినట్లు తెలిపారు. ఆడిన నాలుగు మ్యాచ్ లలో బౌలింగ్ లో అద్భుతమైన ప్రతిభను కనబరచడం జరిగిందన్నారు.అలాగే కీలకమైన సెమీఫైనల్ మ్యాచ్ లో 4 ఓవర్లు వేసి ఒక మేయిడిన్ తో పాటు 3 కీలకమైన వికెట్లు తీసి, కేవలం 9 పరుగులు మాత్రమే ఇచ్చి, జట్టు ఫైనల్ కు చేర్చడంలో ప్రధాన పాత్రను పోషించడం జరిగిందన్నారు.టోర్నమెంట్ మొత్తంలో 16 ఓవర్లు వేసి 7 వికెట్లు తీసి కేవలం 45 పరుగులు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ఇంత గొప్ప అద్భుతమైన బౌలింగ్ స్పెల్ ను నేను ఈ టోర్నమెంట్ అసాంతం వేయడం చాలా ఆనందాన్నిచ్చిందన్నారు. విజేతగా నిలిచిన జట్టు ఫ్రాంచైజీ గెలాక్సీ జెయంట్స్ జట్టు ఓనర్ అయినటువంటి రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ కోయంబత్తూర్ గెలాక్సీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అలాగే మా టీం యొక్క ప్రతిభను గుర్తించి త్వరలో చెన్నై వేదికగా చిదంబరం స్టేడియంలో మరో టోర్నమెంట్ కు శ్రీకారం చుడతామని ఫ్రాంచైజీ ఓనర్స్ తెలపడం జరిగిందన్నారు. గెలుపొందిన జట్టుకు విన్నర్స్ ట్రోఫీతో పాటు, మెడల్స్ మరియు రికగ్నైసింగ్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. నన్ను ముందుండి ప్రోత్సహించిన నందలూరు మండలంలోని పెద్ద వారందరికీ మరియు నాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, నా యొక్క ఎదుగుదలలో మీ పాత్ర ఎప్పుడు ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్ లలో పాల్గొని నందలూరు పేరు ప్రఖ్యాతలను, కీర్తి ప్రతిష్టతలను, దేశ నలుమూలలా తెలియజేసే విధంగా ఉన్నత స్థాయికి ఎదుగుతానని, నాకు శిక్షణ ఇచ్చిన నా కోచ్ లందరికీ , నా తోటి సబ్ సెంటర్ క్రీడాకారులందరికి, కడప డిస్టిక్ క్రికెట్ అసోసియేషన్ వారికి, ముఖ్యంగా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ పెద్దలందరికీ మరియు దివ్యాంగుల ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ వసంత కుమార్, మునుస్వామి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరి నారు సాగుపై పొలంబడి



వేటపాలెం,**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** వరి నారు సాగులో రైతులు తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం జరిగిందని వ్యవసాయ అధికారి ఐ కాశీ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం మండలంలోని దేశాయిపేట రైతు సేవ కేంద్రంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వరి పంట నారు వేసిన రైతుల పొలాలను సందర్శించడం జరిగింది. వరి నారులో ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ముందుగా వరి విత్తనానికి మోనోక్రోటోఫాస్ లేదా కార్బన్డిజం 2 గ్రా/1 కేజీ సుడోమోనస్ ఫ్లోరి సెన్స 8 గ్రా/1 కేజీ విత్తనానికి విత్తన శుద్ధి చేయడం వలన ముందుగా వచ్చే తెగుళ్ల నుండి నారును రక్షిస్తుందని తెలియజేశారు. నాట్లు వేసేముందు వరి నారు చివర్లను తుంచి నాటుడవలన ఆకు ముడత ,కాండం తొలిచిపురుగు వంటి పురుగుల గ్రుడ్లను నాశనం చేయవచ్చని, అలాగే 5కేజీల యూరియాను, 2 కేజీ ఎస్ఎస్ పి , 2 కేజీల ఎంఓపిను వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జి. కావ్య, జే.సెరీనా రాజ్, ఎం. సునీల్ నాయక్, రైతులు పాల్గొనడం జరిగింది.



# వినాయకునికి ప్రత్యేక పూజలు

నార్పల **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని దుగుమరి రోడ్డులోని వినాయకునికి కాలనీవాసులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలనీకి చెందిన మహిళలు, ప్రజలు భారీగా హాజరయ్యారు. నిర్వాహకులు భక్తాదులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాకతీయ యూనివర్సిటీలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## బండి రజని కుమార్



హసన్ పర్తి మండలం**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద నేడు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజని కుమార్ హాజరై ఆయన మాట్లాడుతూ భూమికోసం ముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అంటూ వారి ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలోదామోదర్,రాజేష్,కొమురయ్య,రఘు,నాగరాజు, సుమన్, రంజిత్, తిరుపతి, రాజు, శ్రావణ్,అభిషేక్, తదితరులు పాల్గొన్నారు

# ఎన్ హెచ్ 216 పై చెట్ల తొలగింపు



వేటపాలెం,**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** వేటపాలెం మండలంలో ఇటీవల తరచుగా ఎన్ హెచ్ 216పై పలు జంక్షన్ల వద్ద, మలుపుల వద్ద తరచుగా ప్రమాదాలు జరుగుతుండటంతో మంగళవారం రోడ్డు కిరువైపులా రహదారిపైకి వ్యాపించిన పిచ్చి మొక్కలను జెసిబితో తొలగించడం జరిగింది. రోడ్ల మలుపుల వద్ద పిచ్చి చెట్లు దట్టంగా పెరిగిపోయి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అడ్డంగిగా ఉన్నాయని, కొమ్మలు రోడ్లపై పెరిగి తరచుగా యాక్సిడెంట్ జరుగుతున్నాయని అందువల్ల ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు వేటపాలెం మండలంలో రోడ్డుకి ఇరువైపులా పెరిగిపోయిన చెట్లను తొలగించడం జరిగిందని నేషనల్ హైవే అథారిటీ లో సూపర్వైజర్ షేక్ మున్నా తెలిపారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు వాహనదారులకు సౌలభ్యకరంగా ఉంటుందన్నారు.

# పులుమామిడి గ్రామంలో పాత పోచమ్మ మందిరం దగ్గరవిగ్నేశ్వరుని సేవలో నిమగ్నమైన శ్రీ రామాంజనేయ భజన మండలి..!!

## రాకమచర్ల కీర్తనలతో వినాయకుని మండపంలో ప్రతిరోజు జోరుగా సాగుతున్న సంకీర్త భజనలు విఘ్నేశ్వరుని పూజలో నిమగ్నం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి**సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** నవాబుపేట మండల కేంద్రంలోని పులుమామిడి గ్రామంలో వినాయక చవితి పండగ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి శ్రీ రామాంజనేయ భజన మండలి కమిటీ సభ్యులు ప్రతిరోజు నిత్యం పూజలు చేస్తూ రాకంచెర్ల భజనలు చేస్తూ విగ్నేశ్వరుని సన్నిధిలో నిమగ్నమైనారు ప్రతిరోజు రాత్రి ఎన్ని గంటల నుండి 12 గంటల వరకు భజనలు చేస్తూ విగ్నేశ్వరుని పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ భజన మండలి కార్యకర్తలందరూ సన్నిధానంలోని నివసిస్తూ బొజ్జ గణపయ్య నీకు వందనాలు అంటూ నిత్యం పూజను నిర్వహిస్తున్నారు. విగ్నేశ్వరుని సన్నిధిలో 11 రోజుల నాటికి నిమజ్జనం చేయుచుండగా ఆ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నటువంటి భజన మండలి కమిటీ సభ్యులు దామరగిద్ద శ్రీనివాస్, ఊరెళ్ళ గోపాల్, ఊరెళ్ళ సుధాకర్, బలరాం,దామరగిద్ద లక్ష్మణ్, బోరన్నుల కృష్ణ, నారే గూడెం రాములు, అల్లపు మానేయ,బేగరి బండయ్య, ఊరెళ్ళా బుచ్చయ్య, కృష్ణ, పసుల సుధాకర్, పులుసు మామిడి మొగులయ్య, సంగీశేఖర్, దామరగిద్ద అంజయ్య, ఊరెళ్ళ నాగేష్, వీరందరూ శ్రావణమాస శుభ సందర్భంగా నెల రోజులు నిత్యం భజన కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వినాయక చవితి పండుగ రావడంతో కమిటీ సభ్యులంతా వినాయక నిమజ్జనంలో పూర్తిగా భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విగ్నేశ్వర సన్నిధిలో నిమగ్నం అయిపోయారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు యువతి యువకులు కాలనీవాసులు అందరూ వినాయక సన్నిధిలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్నారు.

# గణనాధుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

## – తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



నందలూరు, **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** మండలం లోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపాన్ని సందర్శించి నాలుగో రోజైన మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ గణనాథ ్ని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు చమర్తి జగన్ మోహన్ రాజు ను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జంగంశెట్టి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్,బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు,వినోద్ కుమార్ రాజు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రామ్స్ కమిటీ కో- ఆర్డినేటర్ రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట మండల పార్టీ ఉపాధ్యక్షులు సతీష్ రాజు,స్థానిక నాయకులు చామంచి పెంచలయ్య,కానకుర్తి వెంకటయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు ,నాగభూషణం, చెన్నకేశవులు, విజయ్,బూదెల ప్రభాకర్,సుధీర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నీటి సమస్య చాలా సమస్య పరిష్కారం చూపుతాం

## పంచాయతీ సెక్రటరీ అస్వత్తమ నాయుడు



నార్పల **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలో నీ పలు కాలనీలల్లో తాగునీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ నూతనంగా రెండు బోర్లను వేపించిన ఎమ్మెల్యే రెండింటిలోనూ నీరు పడడంతో పైపు లైన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు కోటవీధి, ఉద్దిబావి చెను, దుగుమర్రి మెన్ రోడ్డు,బస్టాండ్ మెన్ రోడ్డు , ,గారబావి కొట్టలు కాలనీ, పులస నూతల,లో తాగునీటి సమస్య లేకుండా వీలైనంత త్వరగా చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులకు తెలియజేశారు తాగు నీటి సమస్య ఉన్న కాలనీ లకు ట్రాక్టర్లతో నీటిని సరఫరా చేయాలన్నారు ప్రజలకు తాగు నీటి సమస్య లేకుండా చేయడమే మా బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు గ్రామ ప్రజలు కూడా కొద్దిగా పులసలనూతల గ్రామం లో సమన్వయంతో నీటిని సరఫరా చేయడం జరిగినది పులస నూతల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఉండాలన్నారు వీలైనంత త్వరగా గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తామని అశ్వత్థమ నాయుడు అన్నారు

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మైనార్టీల నిరసన



అమరచింత వనపర్తి జిల్లా **సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ అమరచింత పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ను వ్యతిరేకించాలని కోరుతూ పట్టణ ముస్లిం కమిటీ నిరసన వ్యక్తం చేసింది. ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం మైనార్టీ లకు నష్టం జరుగుతుందని అలాగే ఈ బిల్లుతో ముస్లిం మదర్సాలు, స్మశాన వాటికలు,మసీదుల, దర్గాల కు సంబంధించిన భూములు, పీర్ల మసీదుల కు సంబంధించిన భూములు మొత్తం కూడా ప్రభుత్వం తమ ఆధీనంలో తీసుకుంటుందని ఆరోపించారు. ఆర్టికల్ 3 ప్రకారం ముస్లింలకు సంబంధించిన భూములపైన కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తుండడం దారుణమని ఇది మత స్వేచ్ఛకు వ్యతిరేకమని వారు చెప్పారు. అలాగే వక్ఫ్ ఆస్తులపైన వేరే మతస్తులను వక్ఫ్ బోర్డు కమిటీలలో చేర్చడం దారుణమని అన్నారు. ఇలాగే జరిగితే రాబోయే కాలంలో వేరే మతస్తులు ముస్లింల ఆస్తులపైన మసీదుల పైన దర్గాలపైన వాళ్ళ ఆధిపత్యం ఉంటుందని ఆరోపించారు. కాబట్టి ముస్లిం యువకులు సోదరులు కలిసికట్టుగా ఒకటై వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ మొబైల్ ఫోన్లలో లింక్ ద్వారా కేంద్ర పార్లమెంట్ స్థాయి సంఘానికి ఎస్ఎంఎస్ పంపాలని కోరుతున్నాం. ఈ నిరసన కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు తౌఫిక్ నిసర్ షంషీర్ అషూ పాషా ఖాసీం మోయిన్. దస్తగీర్ నజీర్ మైనద్దీన్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి పంచాయతీ పరిధిలో పలు డ్రైనేజీ లను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి





జీలుగుమిల్లి సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పంచాయతీ పరిధిలో జరుగుతున్న పారిశుధ్య పనులపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు, పంచాయతీ సెక్రెటరీ సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం అంతటా కూడా డ్రైనేజీ బ్లీచింగ్ పనులు దగ్గరుండి పర్యవేక్షించారు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రజలు అంటువ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పంచాయతీ సిబ్బంది ఏవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు చేస్తున్నారో పరిశీలించడానికి మంగళవారం ఆకస్మికంగా జీలుగుమిల్లి మండలం వచ్చారు. గ్రామంలో అనేక ప్రాంతాలు సందర్శించిన డీపీఓ శ్రీనివాస్ , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుప్రక్క ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడుతూ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చలార్చిన నీరు మాత్రమే త్రాగాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జిల్లాలో 5 వందల 47 గ్రామ పంచాయతీలలో 547 పారిశుధ్య టీంలు వేసి నిరంతరం మురుగునీటి కాల్వలు శుభ్రపర్చడం, చెత్తకుప్పలు తొలగించడం, లోతెట్టు ప్రాంతాలలో నిల్వ ఉన్న నీటిని కచ్చా డ్రైన్స్ తీసి తొలగించడం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు

# బహుజనుల పోరాట స్ఫూర్తి దాయక పట్టిమ చిట్యాల చాకలి ఐలమ్మ.....



రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ :.మంగళవారం రామగుండం మండలం ఎఫ్ సి ఐ. జి పి కేట్ మడలేశ్వర్ రజక సంఘం ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ 39వ. వర్ధంతి సందర్భంగా జిపి గేట్ ఎఫ్ సి ఐ లో.బహుజన నాయకుల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ కి ఘన నివాళులు అర్పిస్తూ, పెద్దపెల్లి జిల్లా టి ఆర్ ఆర్ ఎస్. రాష్ట్ర రజక సంఘం వ్యవస్థాపక రామగుండం గోదావరిఖని కోర్టు చౌరస్తా చాకలి ఐలమ్మ విగ్రహ వ్యవస్థాపక నాయకులు ,అధ్యక్షులు పాలడుగుల కనకయ్య మాట్లాడుతూ,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,కనబరిచిన తెగువ ప్రస్తుత సమాజానికి, భవిష్యత్ తరాల వారికి స్ఫూర్తిదాయకం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటాలు తలుస్తూ, స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్నగర్ మడలేశ్వర రజక సంఘం.గౌరవ అధ్యక్షులు నగునూరు కనకయ్య, రామగుండం కార్పొరేషన్ రజక సేవా సంఘం ప్రధాన కార్యదర్శి. బొడ్డుపల్లి నారాయణ, మడలేశ్వర రజక సంఘం అధ్యక్షులు. రాపాల మల్లయ్య, రజక సంఘం ఉపాధ్యక్షులు పున్నం కుమార్, కల్వం శీను, పోషయ్య ,గ్రామ పంచాయతీ నాయకులు.ఆడపు రాజేశం, కన్నూరి శంకర్, బోట్ల స్వామి, కిష్ట స్వామి, బోట్ల పోషం, ఎఫ్సిఐ నాయకులు.కందుల సతీష్, పండ్ల లక్ష్మయ్య, షరీఫ్ పాషా ,సాయి, సతీష్, శ్యామ్, రవి గౌడ్, పెద్దమనుషులు, కార్పొరేషన్ పెద్దమనుషులు, బహుజన నాయకత్వం వహిస్తూ చాకలి ఐలమ్మ 39వ. వర్ధంతి ఘనంగా కుల సంఘాల పార్టీల నాయకులు, రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా చిట్యాల చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు.

# ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

-ఎలక్ట్రానిక్ వస్తువుల కంపెనీల ప్రతినిధులతో ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన




ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : విజయవాడ, పరిసర గ్రామాల వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం పలు విధాలుగా భరోసా కల్పిస్తోందని.. వరద కారణంగా ఇళ్లలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ వస్తువులు పాడయ్యాయని, వీటిని మరమ్మత్తు చేయించుకునే విషయంపైనా ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారని తెలిపారు. వరదలతో ప్రజల ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిచి పాడైపోయాయని.. ఈ నేపథ్యంలో ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ కంపెనీలు సామాజిక బాధ్యతతో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఆయా ఎలక్ట్రానిక్ పరికరాల విడిభాగాలను రాయితీపై అందించాలని కూడా కోరినట్లు వివరించారు. కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలందిస్తామని తెలిపినట్లు వివరించారు. ఎలక్ట్రానిక్ పరికరాల కంపెనీలు అవసరం మేరకు ఉదారంగా సేవలు అందించడం వల్ల బాధిత ప్రజలపై ఆర్థికంగా ఒత్తిడి తగ్గుతుందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక సేవా కేంద్రాలను, సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేసి ఈ విపత్కర పరిస్థితిలో బాధితులకు అండగా నిలవాలని కోరుతున్నట్లు కలెక్టర్ సృజన పిలుపునిచ్చారు. (డీ ఐ పీ ఆర్ ఓ, ఎన్టీఆర్ జిల్లా వారిద్వారా జారీ)

# ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలు

న్యూఢిల్లీ: దేశాభివృద్ధిలో సైబర్ సెక్యూరిటీ కీలక భూమిక పోషిస్తోందని, సైబర్ క్రైమ్‌ల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తెలిపారు. సైబర్ నేరాలను నిరోధించేందుకు రాబోయే ఐదేళ్లలో 5 వేల సైబర్ కమాండోలకు శిక్షణ ద్వారా సిద్ధం చేసేందుకు కేంద్ర ఆలోస్తోందని చెప్పారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (14%జ%) తొలి ఆవిర్భావ దినోత్సవంలో అమిత్‌షా మంగళవారంనాడు మాట్లాడుతూ, సైబర్ బేస్డ్ డాటా రిజిస్ట్రీ ఏర్పాటు, సైజర్ క్రైమ్ సమాచారం షేర్ చేసేందుకు ఒక పోర్టల్, అనుమానితులు భవిష్యత్ నేరాలకు పాల్పడకుండా నిరోధించేందుకు నేషనల్ రిజిస్ట్రీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలకు ఎల్లలు లేవని, సైబర్ సెక్యూరిటీ లేకుండా జాతీయ భద్రత అసాధ్యమని స్పష్టం చేశారు. ప్రధాన బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇంటర్మీడియేటరీస్, పేమెంట్ అగ్రిగేటర్లు, టెలికాం సర్వీస్ ప్రొవైడర్లు, ఐడీ ఇంటర్మీడియేటరీస్, కేంద్ర, రాష్ట్ర లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల ప్రతినిధులతో సైబర్ ఫ్రాడ్ మిటిగేషన్ సెంటర్ (సీఎఫ్ఎంఎస్)ను ఏర్పాటు చేస్తామని

# ఒంటికి..రెంటికీ..ఇంటికే...!!

-ప్రభుత్వాలు మారుతున్నా..మా సమస్యలు పట్టవా....??

-పాత భవనం కూల్చి.. కొత్తది కట్టారు..మరుగుదొడ్లు మరిచారు...!!

-నవాబ్ పేట్ మండలం గొల్లగూడ పాఠశాల ఈ పరిస్థితి.

-అమ్మఆదర్శ కార్యక్రమంలో నైనా మరుగుదొడ్ల,మూత్రశాలలు నిర్మించాలి...!!

-అధికారులను..ప్రజాప్రతిథులను కోరుతున్న విద్యార్థులు.. తల్లిదండ్రులు....!!




కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిన" చందంగా వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం గొల్లగూడ ప్రాథమిక పాఠశాల పరిస్థితి తయారయింది.గత ప్రభుత్వం ఈ పాఠశాల పాత భవనాన్ని కూల్చి కొత్త భవనాన్ని కట్టింది.కానీ మరుగుదొడ్లు, మూత్రశాలలు కట్టడం మాత్రం మరిచింది.దీనితో విద్యార్థులు ఒంటికి రెండు కి వెళ్లాలంటే ఇంటికి పరుగు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్యను అందిస్తానంటూ విద్యా సంవత్సరం ప్రారంభంలో విస్తృత ప్రచారం చేసే అధికారులు.. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నారు.వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం గొల్లగూడ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో మూత్రశాలల,మరుగుదొడ్ల సమస్య తీవ్రత కారణంగా అనేకమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఇంటి దారి పడుతున్నారు.



జాడలేని మరుగుదొడ్లు.. మూత్రశాలలు...!!

గొల్లగూడ ప్రాథమిక పాఠశాలలో నూతన భవనం నిర్మించి అన్ని వసతులు కల్పించిన మరుగుదొడ్లు నిర్మించడం మాత్రం మరిచిపోయారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు బహిర్భూమికి వెళ్లాలంటే బయటకు వెళ్లక తప్పడం లేదు.ఇందుకు పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడమే కారణంగా చెప్పవచ్చు.కాగా ఉపాధ్యాయులు, విద్యార్థులు (బాలురు) బయటకు మూత్రం చేసి వస్తున్నప్పటికీ బాలికలు,టీచర్లకు చెప్పుకోలేనంత ఇబ్బందులు తప్పడం లేదు.విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక ఒంటికి,రెంటికి ఇంటికే వెళ్తున్న దుస్థితి. దింతో పాఠశాలలో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది. నూతనంగా భవనం నిర్మించే సమయంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు నిమ్మికునీరత్తినట్లు వ్యవహరించడం మూలంగా గొల్లగూడ స్కూల్?లో మూత్రశాల సమస్య ఏర్పడిందని విమర్శలు చేశారు.ఇప్పటికే పాఠశాలలో మరుగుదొడ్ల,మూత్రశాలల సమస్య పై స్థాయి అధికారుల దృష్టికి వెళ్లిందని అధికారులు సమస్య ఉందని తెలిసిన కూడా పరిష్కార దిశగా అడుగులు వేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు.ఇకనైనా ప్రజా ప్రతినిధులు చొరవచూపి అధికారులతో కలిసి వెంటనే మూత్రశాలలు,మరుగుదొడ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరుతున్నారు.

# కమీషనరేట్ లో 4656 గణేష్ విగ్రహాల ఏర్పాటు...

-గణేశ్ మండపాలకు జియో ట్యాగింగ్ ద్వారా భద్రత....

-పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్...






రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిదిలో గణేశ ఉత్సవాలను, నిమజ్జన శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తూ పటిష్ట చర్యలలో భాగంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ,అన్ని వినాయక మండపాల ప్రతిమలకు జియో ట్యాగింగ్ అనుసంధానం చేయడం జరుగుతుందని పోలీసు కమిషనరేట్ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా 2405, మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా 2251 మొత్తం రామగుండం పోలీస్ కమిషనర్ వ్యాప్తంగా 4656 విగ్రహాలకు ఈ సంవత్సరం పోలీస్ వారి నిబందనల ప్రకారం ఆన్లైన్ లో అనుమతి తీసుకొన్నారని, రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇందుకోసం పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహించే బ్లూకోర్ట్స్ సిబ్బంది గణేశ్ మండపాలను క్షేత్రస్థాయిలో సందర్శించి పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక మండపాల వివరాలను పోలీసులు ఆఫ్లైన్ తో పాటు ఆన్లైన్లో తెలుసుకొని ట్యాబ్‌ల ద్వారా సంబంధిత గణేశ్ మండపాల ఫోటోలను తీసుకోవటంతో పాటు నిర్వాహకులకు సంబంధించి పూర్తి సమాచారాన్ని వెబ్ అప్లికేషన్ ద్వారా క్షేత్రస్థాయిలో జియో ట్యాగింగ్‌కు అనుసంధానం చేయడం జరుగుతుంది. ఇందులో నిర్వాహకులు పాటించాల్సిన నియమాలు, మండపం ఏర్పాటు, నిమజ్జనం ఏరోజు, ఎక్కడ చేస్తారనే వివరాలు, నిమజ్జన సమయం, రూట్ తో పాటు భద్రతా చర్యలపై పర్యవేక్షణ ఉంటుంది. మండపాలకు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఉన్న బ్లూ కోల్ట్స్, ప్యాట్రో కార్ డేటాను పోలీస్ యాప్ తో కనెక్ట్ చేశారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తినా, సమస్యాత్మక ప్రాంతాలతో పాటు మండపాల వద్ద ఎలాంటి సెక్యూరిటీ సమస్య తలెత్తినా సమాచారం అందిన వెంటనే అప్లికేషన్ లోని లోకేషన్ ఆప్షన్ను నొక్కగానే వెంటనే మండపం ఏర్పాటు చేసిన ప్రాంతం తెలుస్తుంది క్షణాల్లో చేరుకునేందుకు అవకాశం ఉంటుంది అని సిపి తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ప్యాట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24/7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు.

# వైసీపీ బోట్ల కుట్రను పోలీసులు సీరియస్‌గా విచారించాలి

అమరావతి: కూటమి ప్రభుత్వం మీద బోట్లతో వైసీపీ నేతలు పన్నిన కుట్రను దర్యాప్తు చేస్తున్న పోలీసులు సీరియస్‌గా విచారించాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. ప్రకాశం బ్యారేజ్‌ను ఇసుక పడవలు ఢీ కొట్టడం.. వైసీపీ నేతలు జగన్ మోహన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశీల రఘురాంల కుట్రేనని ఆరోపణలు చేశారు. జగన్ గత ఐదేళ్ల పరిపాలన అంతా అరాచకం, అస్తవ్యస్తమని ఆరోపించారు. కుట్రలు కుతంత్రాలతో కూడుకున్న పాలన జగన్‌ది అని వర్ల రామయ్య విమర్శలు చేశారు.

జగన్ పాలన నేరపూరితమే..

జగన్ పాలన అంతా నేరపూరితమేనని విమర్శలు చేశారు. గతంలో అధికారంలోకి రావడానికి కూడా జగన్ ఎన్నో క్రిమినల్ ఆలోచనలు చేశారని వర్ల రామయ్య ఆక్షేపించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కుట్రతో ధ్వంసం చేయాలనుకున్నారని.. ఇది దేశ ద్రోహం నేరంతో సమానమని అన్నారు. చట్టబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయాలని కుట్ర పన్ని పడవలతో ప్రకాశం బ్యారేజ్‌ను ఢీ కొట్టేలా జగన్ ప్లాన్ చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఆ పడవలు సరిగ్గా బ్యారేజ్‌ను ఢీకొని ఉంటే దివిసీమ ఉప్పెన కంటే ప్రమాదం ఘోరంగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఊర్లన్నీ మునిగిపోయి ప్రజల ప్రాణాలు పోయేవని వర్ల రామయ్య ఆరోపించారు.

సీఎం చంద్రబాబు విజ్ఞప్తి.. ముందుకొచ్చిన ఎలక్ట్రానిక్ కంపెనీలు

వరద వచ్చే ముందే కుట్ర పన్నారు..

వరద వచ్చే ముందు రోజే ఉద్దండరాయుని పాలెంలో ఉన్న పడవలను ప్రకాశం బ్యారేజ్ వైపునకు కుట్రపూరితంగా తీసుకు వచ్చారని ఆరోపించారు. అరెస్ట్ చేసిన వారు పాత్రధారులు మాత్రమేనని .. అసలు సుత్రధారులను బయటకు తీసుకు రావాలని ప్రభుత్వాన్నికోరారు. వైసీపీ నేతలు తలశీల రఘురాం, నందిగం సురేశ్, సజ్జల రామకృష్ణారెడ్డి, జగన్ మోహన్ రెడ్డిలు కలిసి... 20 లక్ష ఎకరాల సాగును నాశనం చేసేందుకు కుట్ర చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఇంత విధ్వంసానికి కుట్ర పన్నిన మాజీ ఎంపీ సురేష్ కటకటాల్లో ఉంటే... జగన్ వెళ్లి ఆయనను పరామర్శించాలనుకోవడం సిగ్గుచేటు అని వర్ల రామయ్య విమర్శించారు.

ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..

కుట్రధారులను శిక్షించాలి..

సురేష్‌ను పరామర్శించడంపై జగన్ మరోసారి పునరాలోచించాలని చెప్పారు. ఇది దేశద్రోహం నేరంతో సమానంగా పరిగణించి.. ఏపీ డీజీపీ దీనిపై దృష్టి పెట్టి అసలు కుట్రధారులను శిక్షించాలని వర్ల రామయ్య కోరారు. గత ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం జగన్ తన బాబాయి (మాజీ మంత్రి వివేకానందారెడ్డిని) గొడ్డలి వేటుకు బలిచేశారని విమర్శించారు. ఆ కేసును అడ్డుకునేందుకు సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టించిన నైజం జగన్ రెడ్డిది అని వర్ల రామయ్య ఆరోపించారు. కోడి కత్తి కేసులో దళిత యువకుడిని బలిచేశారని ఐదేళ్లు అతను జైల్లో ఉండటానికి జగన్ రెడ్డే కారణమని వర్ల రామయ్య విమర్శలు చేశారు. తునిలో రైలును దగ్ధం చేశారని.. ఇవి జగన్ రెడ్డి, సజ్జలకు తెలియకుండా జరిగిందా?.. వారే కారణమోననే విషయంపై ప్రభుత్వం విచారణ జరిపించాలని అన్నారు. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తన అధికారం నిలబెట్టుకోవడానికి గులకరాయి డ్రామాకు జగన్ తెరలేపారని వర్ల రామయ్య ఆరోపించారు.

**ప్రజలతో చంద్రబాబు.. ప్యాలెస్‌లో జగన్..**

ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టాలని చూశారు..

ఏదైనా చేసి అధికారం పొందాలని జగన్ కుట్రలు చేశారని వర్ల రామయ్య విమర్శించారు. ఎప్పుడు లేని విధంగా రికార్డులను తగలబెట్టి.. తప్పుల నుంచి తప్పించుకోవాలని కుట్ర చేశారని విమర్శించారు. రాజకీయం కోసం పింఛన్‌లు ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 33 మంది అవ్వాతాతల చావుకు జగన్ కారణం అయ్యారని విమర్శించారు. క్రిమినల్ ఆలోచనలతోనే నేడు ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టాలని చూశారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజ్‌ను ఢీకొట్టిన పడవలకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయని వర్ల రామయ్య ఆరోపణలు చేశారు.

టీడీపీ కార్యాలయంపై దాడి..

టీడీపీ కార్యాలయంపై దాడిచేయించడానికి వెనుకాడని వ్యక్తి బ్యారేజ్‌పై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారు? అని ప్రశ్నించారు. నేడు వరద బాధితులకు సీఎం చంద్రబాబు ఆపన్నహస్తం ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు. జగన్ అధికారంలో ఉంటే అల్లాడే వాళ్లమని బాధితులే అంటున్నారని వర్ల రామయ్య వెల్లడించారు.

జగన్ చేసిన జాతి ద్రోహం ఫలితమే బెజవాడ ముంపునకు కారణం

ముద్రగడ పద్మనాభంను కులం మార్చుకునేలా చేశారు..

ముద్రగడ పద్మనాభంను తన కులం మార్చుకునేలా చేసిన ఘనత కూడా జగన్ రెడ్డిదేనని విమర్శించారు. ప్రకాశం బ్యారేజ్‌కు ఎసరు పెట్టిన వ్యక్తి ఏదైనా చేయొచ్చని.. జాగ్రత్తగా ఉండాలని వర్ల రామయ్య అన్నారు. అధికారులు, ప్రజలు వారి కుట్రపూరితమైన ఆలోచనలపై అప్రమత్తంగా ఉండాలని వర్ల రామయ్య సూచించారు. పోలీసుల రిమాండ్ రిపోర్టులో కూడా ఇది కుట్ర అని.. ఈ పడవల ఢీ కొన్న విషయం వెనుక ఎవరు ఉన్నా శిక్షిస్తామని పోలీసులు తెలిపారని వర్లరామయ్య గుర్తుచేశారు.

# గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ లో పాల్గొన్న ఏఐటీయుసి నాయకులు

గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులకు వినతి పత్రం ఇచ్చిన సింగరేణి మారు పేర్ల, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు....




రామగుండం సెప్టెంబర్ 10 జనం రిపోర్టర్ : సింగరేణి లో మారు పేర్ల తో గత కొన్ని దశాబ్దాల పాటు పని చేసి మెడికల్ ఇన్వాల్యుడేషన్ ఐన కార్మికుల డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇప్పించాలని కోరుతూ, మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో సింగరేణి మారు పేర్ల , విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు గుర్తింపు సంఘం ఏఐటీయుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లకు వినతి పత్రం ఇచ్చి మా సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని బాదితులు కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ఇట్టి సమస్యను మా నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు ఏఐటీయుసి నాయకులు, కార్యకర్తలు ఎం చక్రపాణి, కన్నం లక్ష్మి నారాయణ, పొన్నం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్

-పార్టీ మారిన వ్యక్తిని పీఏసీ చైర్మన్‌ను చేయడమేంటి?..

అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధంగా నియామకం

-ప్రతిపక్ష ఎమ్మెల్యేను విస్మరించడం దారుణం: హరీశ్

-దేశంలో ఎక్కడా లేనివిధంగా కాంగ్రెస్ తీరు: కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబరు 9 : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనుచిత నిర్ణయాలు తీసుకుంటూ.. రాజ్యాంగ స్ఫూర్తిని ఖూనీ చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా.. శాసనసభ సంప్రదాయాలను సైతం మంటగలుపుతోందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేకు దక్కాల్సిన ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ పదవిని.. అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యేకు కట్టబెట్టడం అసెంబ్లీ నియమావళికి, పార్లమెంటరీ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రతిపక్ష పార్టీ ప్రతిపాదించిన ఎమ్మెల్యేను విస్మరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్‌ను చేయడం దారుణమన్నారు. నిత్యం రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని తిరిగే రాహుల్‌గాంధీ దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 1958-59 నుంచి ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎమ్మెల్యేను పీఏసీ చైర్మన్‌గా ఎన్నుకోవడం ఆనవాయితీగా వస్తోందని గుర్తు చేశారు. శాసనసభ్యులకు ఇచ్చే హ్యాండ్‌బుక్‌లోని 65వ పేజీలో పీఏసీ చైర్మన్ ఎన్నికపై స్పష్టంగా వివరించారని తెలిపారు. అలాంటిది.. పార్టీ ఫిరాయించిన అరికెపూడి గాంధీని ఏ నిబంధన ప్రకారం పీఏసీ చైర్మన్‌గా అసెంబ్లీ స్పీకర్ నియమించారని ప్రశ్నించారు. "శాసనసభ నిర్దేశించిన బిజినెస్ రూల్ 250 ప్రకారం 9మంది ఎమ్మెల్యేలను పీఏసీ సభ్యులుగా ఎన్నుకోవాలి. పీఏసీ కమిటీ ఏర్పాటు చేసేనాటికి బీఆర్ఎసకు 38 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దానిప్రకారం ముగ్గురు సభ్యులు బీఆర్ఎస్ నుంచి పీఏసీలో ఉండాలి. కానీ, ఒక్కో సభ్యుడిని ఎన్నుకోవడానికి సుమారు 13 మంది అవసరం అవుతారన్న నిబంధనను ఎక్కడా పాటించలేదు. పార్టీ ఫిరాయించిన అరికెపూడి గాంధీని బీఆర్ఎసకు చెందిన 13 మంది ఎమ్మెల్యేలు ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ ద్వారా ఎలా ఎన్నుకున్నారో స్పీకర్ చెప్పాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ప్రజల కోసమే ఈ యుద్ధం

-ఏడాది కిందట నాకు అండగా నిలిచారు

-అర్బన్ కంపెనీకి ఫోన్ చేస్తే ఇంటికే వచ్చి కొన్ని రిపేర్లు

-ముంపు ప్రాంతాల్లో ఇంటింటికీ ఉచితంగా దుస్తులు

-బుడమేరు వరద బెజవాడను తాకకుండా అన్నీ చేస్తాం: చంద్రబాబు



అమరావతి, సెప్టెంబరు 9: సరిగ్గా ఏడాది కిందట జగన్ ప్రభుత్వం నన్ను తప్పుడు కేసుల్లో ఇరికించి జైలుకు పంపించి నప్పుడు ప్రజలు నా కోసం పోరాటం చేశారు. ఈ రోజు వారికి కష్టం వస్తే వరద ప్రాంతాల్లో బాధితులను ఆదుకోవడానికి నేను యుద్ధం చేస్తున్నాను' అని సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం 9వ రోజు కూడా విజయవాడలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన.. సింగ్ నగర్ ఫ్లై ఓవర్ వద్ద మాట్లాడారు. 'ఆ రోజు నన్ను ప్రభుత్వం బస్సులో నుంచి దించి జైలుకు పంపింది. ఈ రోజు అదే బస్సులో కూర్చుని ప్రజల కోసం పనిచేస్తున్నాను. ఆ రోజు నా కోసం 80 దేశాల్లో తెలుగువారు రోడ్ల మీదకు వచ్చి నిరసన తెలిపారు. నాకు అండగా నిలిచారు. నేను కూడా అదే స్థాయిలో నిలిచి పనిచేస్తున్నాను' అన్నారు. 'వరద నీటిలో కొందరు 7 రోజులు.. మరికొందరు 9 రోజులు ఉండాల్సి రావడం మహా విషాదం. గత ప్రభుత్వం బుడమేరుకు పడిన గండ్లను పట్టించుకోలేదు. బుడమేరును ఆక్రమించుకుంటే వదిలేశారు. తామూ కొన్ని ఆక్రమించి అమ్ముకున్నారు. వీటిన్నింటి వల్ల రెండున్నర లక్షల కుటుంబాలు యాతనలు పడాల్సి వచ్చింది. మేం ఎన్ని చేయాలో అన్నీ చేశాం. చివరి వ్యక్తి వరకు సాయం అందించాలని ప్రయత్నించాం. నేను స్వయంగా తిరిగితే సరిగ్గా విషయం తెలుస్తుందని ప్రతి రోజూ ముంపు ప్రాంతంలో తిరిగాను. రేషన్ ఇచ్చినా ఈ రోజూ ఆహార ప్యాకెట్లు సరఫరా చేశాం' అని వెల్లడించారు. 'బట్టలన్నీ తడిచిపోయాయని ఇవాళ చెప్పారు. బాధితులందరికీ ఇంటికో జత బట్టలు ఉచితంగా ఇవ్వాలని ఆదేశించా. ఇళ్లలో ఎలక్ట్రికల్‌బీ ప్లంబింగ్, కార్పెంటరీ, పెయింటింగ్ వంటి పనులు, రిపేర్ల బాధ్యత అర్బన్ కంపెనీకి అప్పగించాం. ఫోన్ చేస్తే ఆ కంపెనీ నుంచి వచ్చి రిపేర్లు చేస్తారు. ఉద్యోగులను ఇంటింటికీ పంపి అర్బన్ కంపెనీ యాప్ ఎలా వాడాలో శిక్షణ ఇప్పిస్తున్నాం. వాహనాల రిపేర్లను ఆరేడు ప్రదేశాల్లో చేయించాలనుకుంటున్నాం. బీమా లేని వాహనాల రిపేర్లు ఎలా అన్నది ఆలోచిస్తున్నాం. ప్రజలు చాలా నష్టపోయారు. కానీ అన్నీ ప్రభుత్వం చేయలేదు' అన్నారు.

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం



భద్రాద్రి కొత్తగూడెం: భద్రాచలం వద్ద గోదావరి ఉగ్ర రూపం దాల్చింది. 41.60 అడుగుల వద్ద 8,72,255 క్యూసెక్కులకు వరద ఉధృతి చేరుకుంది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరి ఉధృతి కొనసాగుతోంది. ఇక రాజమండ్రి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అక్కడ గోదావరి వరద ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి ప్రవాహం స్వల్పంగా పెరుగుతోంది. నీటి మట్టం 8.20 అడుగులకు పెరిగింది. 175 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బ్యారేజ్ నుంచి 5.25 లక్షల క్యూసెక్కులు వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ములుగు వద్ద కూడా గోదావరి నీటి మట్టం పెరుగుతోంది. గోదావరి నది నీటిమట్టం పెరుగుతోంది. ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కర ఘాటు వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. మరోవైపు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. 12 క్రస్ట్ గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ఇన్ ఫ్లో వచ్చేసి 2, 20, 544 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో : 1, 38, 433 క్యూసెక్కులు. పూర్తి స్థాయి నీటి మట్టం : 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 589 అడుగులకు చేరుకుంది. మంచిర్యాలలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించిన 20 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 80 వేల క్యూ సెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో 89వేల క్యూ సెక్కులు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ :18.8695 టీఎంసీలకు చేరుకుంది.

# కాలుష్య రహితంగా గ్రీన్ ఫార్మా సిటీ..

హైదరాబాద్, సెప్టెంబరు 9 : రాజధాని హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా పర్యావరణ హితంగా, కాలుష్యరహితంగా పరిశ్రమల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను వీలైనంత త్వరగా కల్పించాలన్నారు. ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపికచేసిన పరిసరాల్లో గ్రీన్‌ఫార్మా సిటీ ఏర్పాటు ప్రణాళికలపై సోమవారం సాయంత్రం సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఔషధ తయారీ కంపెనీలు, బయోటెక్, లైఫ్‌సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే ఈ సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దాని నిర్మాణంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు.. పేరొందిన ఫార్మా కంపెనీలు ఇప్పటికే ముందుకు వస్తున్నాయని,

# ఉత్తరాంధ్రలో కుంభవృష్టి

బలిమెల డ్యామ్ వద్ద 30 సెంటీమీటర్ల వర్షం

పూరీ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

ఉధృతంగా నదులు, వాగులు.. నిండిన జలాశయాలు

ఒడిశాలోనూ భారీవానలతో ఉప్పొంగిన నదులు

ప్రమాదకర ంగా శబరి.. కూనవరం వద్ద గోదారిలోకి..

గోదావరిలోనూ పెరుగుతున్న వరద

నీట మునిగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు

వేల ఎకరాల్లో నీట మునిగిన పంటలు

అల్లూరి జిల్లాలో కొండిచరియలు పడి యువతి మృతి

కాలువలకు గండ్లు.. కొట్టుకుపోయిన వంతెనలు



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఉత్తరాంధ్ర ఉక్కిరిబిక్కిరైంది. శనివారం మధ్యాహ్నం నుంచి సోమవారం ఉదయం వరకు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో నదులు, వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. రిజర్వాయర్లలో నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. బలిమెల డ్యామ్ వద్ద ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు ఏకంగా 30 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. గోవిందపురం (విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం)లో 14, కృష్ణదేవిపేట (అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం), చింతపల్లి(అల్లూరి జిల్లా)లో 13, ముంచంగిపుట్టు(అల్లూరి జిల్లా), పెదనడిపల్లి(చీపురుపల్లి)లో 12, కాకరపాడు(అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం), రణస్థలంలో 11, పూసపాటిరేగ, భీమిలి, బొండపల్లి, బలిఘట్టంలలో 10, మెరకముడిదాం, చీపురుపల్లి, విశాఖపట్నం, గరివిడి, గంపరాయి, నర్సీపట్నం, ఎస్.రాయవరంలలో తొమ్మిది సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. దక్షిణ ఒడిశాలోని మల్కన్‌గిరి, రాయగడ, గజపతి జిల్లాల్లోనూ భారీ నుంచి అతి భారీవర్షాలు కురిశాయి. మల్కన్‌గిరిలో 25, చిత్రకొండలో 23, కొరుకొండలో 20, మథిలిలో 15, లమత్‌పుట్‌లో 13, అంబదోలలో 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఒడిశాలో భారీవర్షాలు కురవడంతో అటు నుంచి ఉత్తరాంధ్ర మీదుగా ప్రవహించే నదులు, వాగులకు వరద పోటెత్తింది. అల్లూరి, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పలుచోట్ల రోడ్లపై నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దక్షిణ ఒడిశాలో కురిసిన వర్షాలకు సీలేరు నదికి వరద పెరిగింది. 2006 తరువాత అత్యధికంగా శబరి నదిలో 10.27 మీటర్ల ఎత్తున వరద ప్రవహిస్తోంది. ఈ వరద కూడా కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని, దీంతో మంగళవారంకల్లా గోదావరి ప్రవాహం పెరుగుతుందని తెలిపారు. అల్లూరి జిల్లాలో గెడ్డలు, వాగులు ఉగ్రరూపం దాల్చాయి. కల్వర్టులు, రోడ్లు ధ్వంసమయ్యాయి. జిల్లాలోని జీకేవీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో వరద బీభత్సంతోపాటు కొండచరియలు విరిగిపడటంతో గిరిజన యువతి కొర్రా కుమారి(20) మృతి చెందారు. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతురాలి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలోకి వర్షం నీరు చేరడంతో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. సీలేరు జల విద్యుత్ కేంద్రంలోకి కూడా నీరు ప్రవేశించింది. పాడేరు, లంబసింగి, గాలికొండ ఘాట్ మార్గాల్లో బండరాళ్లు, చెట్లు విరిగిపడటంతో జిల్లాలోని అన్ని ఘాట్ మార్గాల్లో రాకపోకలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేశ్‌కుమార్ ఆదేశించారు. అనకాపల్లి జిల్లాలో 1,528 హెక్టార్లలో వరి పంట నీటమునిగింది. నర్సీపట్నం నుంచి అల్లూరి జిల్లా చింతపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై పలుచోట్ల కాజ్‌వేలు దెబ్బతిన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో 2,705 ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మహేంద్రతనయ, బహుదా, నాగావళి, వంశధార నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గొట్టాబ్యారేజీ గేట్లను ఎత్తివేసి 11,553 క్యూసెక్కుల నీటిని వంశధార నదిలోకి విడిచిపెట్టారు. ఇక నారాయణపురం ఆనకట్ట గేట్లను ఎత్తి నాగావళి నదిలోకి నీటిని వదిలేస్తున్నారు. విజయనగరం జిల్లాలో చాలా చోట్ల ఇళ్లు, కార్యాలయాలు, ఇతర భవనాలు ముంపులోనే ఉన్నాయి. పంట పొలాలు చెరువుల్లా కనిపిస్తున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో పలుచోట్ల వరి పొలాలు ముంపునకు గురయ్యాయి. అరటి, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. నదీతీర ప్రాంతవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు.

# విపక్షంలోనూ ప్రజల మెప్పు పొందని జగన్..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి పనితీరుపై ప్రజలు సంతృప్తిగా లేకపోవడంతో 2024 ఎన్నికల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా దక్కకుండా ఓటర్లు తీర్పు చెప్పారు. జగన్ తన వైఖరి మార్చుకోవాలని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయి. ఎన్నికల తర్వాత సొంత పార్టీ నాయకులు సైతం జగన్ వ్యవహారశైలిపై విమర్శలు గుప్పించారు. కొందరు సీనియర్ నేతలు ఏకంగా పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. ప్రతిపక్ష హోదాకు కావాల్సిన సీట్లు రాకపోవడంతో జగన్‌కు శాసనసభలో ప్రతిపక్ష నేత హోదా లభించలేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలంటే కొన్నేళ్లుగా వస్తున్న సభా సంప్రదాయాల ప్రకారం మొత్తం అసెంబ్లీ సీట్లలో పది శాతం లేదా అంతకంటే ఎక్కువ సీట్లు సాధించాలి. వైసీపీ కేవలం 11 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. ఓ విధంగా జగన్ ఐదేళ్ల పనితీరుకు ప్రజలు ఇచ్చిన తీర్పుగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలను రాజకీయ పండితులు పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ తన పద్ధతిని మార్చుకుని.. పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఎంతోమంది సూచించారు. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆయన వైఖరిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు.



వరద సహాయక చర్యల్లో మంత్రి నారాయణ

**వరదల్లోనూ రాజకీయం..**

గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడను వరదలు ముంచెత్తాయి. ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. కష్టకాలంలో రాజకీయాలను పక్కనపెట్టి ఏ రాజకీయ పార్టీ అయినా ప్రజల క్షేమాన్ని ఆశిస్తుంది. అవసరమైతే సహాయక చర్యల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రభుత్వానికి సహకరిస్తుంది. ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు తమ పార్టీ తరపున తక్షణ సాయం అందించాలి. కానీ వైసీపీ అధ్యక్షులు జగన్ మాత్రం వరదల్లోనూ రాజకీయాలు చేయడానికే ప్రాధాన్యమిచ్చినట్లు ఆయన వైఖరి చూస్తే అర్థమవుతుంది. ఎంతోమంది సామాన్య ప్రజలు సైతం జగన్ తీరును తప్పుపట్టడం కనిపించింది. కేవలం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి మూడు నెలలు పూర్తైంది. ఈలోపు అతిపెద్ద విపత్తు వచ్చింది. ఈ విపత్తును సమర్థంగా ఎదుర్కొనేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం శాయశక్తులు ఒడ్డింది. ఈ క్రమంలో బాధ్యతాయుతమైన విపక్ష పార్టీగా ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన జగన్.. వరదలపై రాజకీయం చేయడం ద్వారా ఎన్నికల తర్వాత ఆయనలో ఎలాంటి మార్పు రాలేదనే విషయం స్పష్టమవుతుంది.

# కోనసీమలో వెంటనే మొదలు పెట్టండి..

# రంగంలోకి దిగిన మంత్రి నిమ్మల




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల నేపథ్యంలో కాలువలు, డ్రెయిన్లు, చెరువులు, రిజర్వాయర్లు, ఏటి గట్ల పరిస్థితిపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, రిజర్వాయర్లు, ఏటి గట్లు, కాలువలను వెంటనే గుర్తించాలని మంత్రి నిమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యుద్ధప్రాతిపదికన గండ్ల మరమ్మతు పనులు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రణాళిక సిద్ధం చేసి పనులు ముమ్మరం చేయాలని ఆదేశించారు.

**అప్రమత్తంగా ఉండండి..**

కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్‌కు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 45,000క్యూసెక్కుల వరదనీరు వచ్చిందని మంత్రి నిమ్మల తెలిపారు. ఫ్లడ్ మెనేజ్మెంట్ సరిగ్గా చేయడం వల్ల నష్ట తీవ్రతను తగ్గించగలిగామని పేర్కొన్నారు. ధవళేశ్వరం ప్రాజెక్టుకు ప్రస్తుతం 7లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని, ఇవాళ(మంగళవారం) సాయంత్రానికి 10లక్షల క్యూసెక్కులకు చేరుకునే అవకాశం ఉందని మంత్రి వెల్లడించారు. సాయంత్రానికి మ్నొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉండడంతో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి హెచ్చరించారు. కొల్లేరు అవుట్ ఫ్లో పెంచడానికి అడ్డంకిగా ఉన్న కిక్కీసను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వరదనీటితో రాయలసీమకు సంబంధించిన రిజర్వాయర్లు, చెరువులు అన్నీ నింపి ప్రతిరోజూ నివేదిక అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, ఈఎన్సీ ఎం.వెంకటేశ్వరరావు, సహా పలువురు నీటి పారుదలశాఖ అధికారులు పాల్గొన్నారు.

**కోమసీమకు వరద ముప్పు..**

మరోవైపు అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు భారీ వరద ముప్పు పొంచి ఉందని కలెక్టర్ మహేశ్ కుమార్ వెల్లడించారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు మరో 72గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. ఇవాళ సాయంత్రానికి 10లక్షల క్యూసెక్కులు వరదనీరు ధవలేశ్వరం నుంచి దిగువకు విడుదల చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రేపటికల్లా 13లక్షల క్యూసెక్కుల నీరు బ్యారేజీ నుంచి దిగువకు వదిలి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని మహేశ్ కుమార్ వెల్లడించారు. భారీగా వరదనీరు దిగువకు వచ్చే అవకాశం ఉండడంతో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. లంక ప్రాంతాల్లో 17చోట్ల గోదావరి పాయలు దాటేందుకు ఇంజిన్ బోట్లు ఏర్పాటు చేశామని, ప్రజలను కాపాడేందుకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని కలెక్టర్ చెప్పారు. జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పడవలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ మహేశ్ కుమార్ పేర్కొన్నారు.

# యూఏఈ అణుశక్తికి భారత్ సహకారం

యువరాజు అల్ నహ్యాన్‌తో మోదీ చర్చలు

నాలుగు కీలక ఒప్పందాలపై సంతకాలు



న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: అణుశక్తి రంగంలో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్(యూఏఈ)కి భారత్ సహకారం అందించనుంది. యూఏఈతోపాటు.. అరేబియా ద్వీపకల్పంలో మొట్టమొదటి అణుశక్తి కేంద్రం అయిన బరాకా న్యూక్లియర్ పవర్ ప్లాంట్ నిర్వహణ, ఆపరేషన్స్‌కు.. ఎమిరేట్స్ న్యూక్లియర్ ఎనర్జీ కంపెనీ(ఈఎన్ఈసీ)కి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పీసీఐఎల్) సహకరించనుంది. సోమవారం ఢిల్లీలో యూఏఈ యువరాజు షేక్ ఖాలెద్ బిన్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్, భారత ప్రధాని మోదీ మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో భాగంగా ఈఎన్ఈసీ, ఎన్‌పీసీఐఎల్ ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశాయి.

# సీఎం మమత వ్యాఖ్యలపై స్పందించిన మృతురాలి తల్లి..

అలాంటి వేళ సీఎం మమత వ్యాఖ్యలపై ట్రైయినీ వైద్యురాలు తల్లి మంగళవారం కోల్‌కతాలో స్పందించారు. సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆమె ఖండించారు. తమ కుమార్తె హత్యాచార ఘటనలో న్యాయం జరగాలంటూ జరుగుతున్న నిరసనలు అణిచి వేసేందుకు మమత ప్రభుత్వ ప్రయత్నిస్తుందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

తొలి రోజే ఈ 'గణపతి'రికార్డు

భవిష్యత్తులో కుమార్తెతో కలిసి పూజలు చేసుకోలేం..

తన కుమార్తె దారుణ హత్యకు గురై తాము బాధపడుతున్న వేళ.. మమత బెనర్జీ చేసిన ఈ వ్యాఖ్యలు సున్నితత్వానికి దూరంగా ఉన్నాయన్నారు. ప్రతి ఏడాది దుర్గా పూజను తమ కుమార్తెతో కలిసి జరుపుకునే వారమని ఈ సందర్భగా ఆమె గుర్తు చేసుకున్నారు. కానీ భవిష్యత్తులో తమ కుమార్తెతో దుర్గా పూజ మాత్రమే కాదు.. ఏ పండగ కలిసి నిర్వహించుకోలేమన్నారు. ఇదే తరహా ఘటన సీఎం మమతా బెనర్జీ కుటుంబంలో జరిగితే.. ఆమె ఇలాగే స్పందించే వారా? అని ఆమె ప్రశ్నించారు.

యూఎస్ పర్యటనలో మళ్లీ కీలక వ్యాఖ్యలు

ఇంటి దీపాన్ని శాశ్వతంగా ఆర్పేశారు..

తమ కుమార్తెకు న్యాయం జరగాలంటూ చాలా రోజులుగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయని గుర్తు చేశారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com